

రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 39

సహర్
ఉ॥ 04 : 52

## నిప్పుల్లా నిత్యావసరాలు

పైపైకి ఎగబాకుతున్న బియ్యం, పప్పుల ధరలు



మధ్యపేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 01, ఏప్రిల్ 2024 16 పేజీలు

మధ్యపేజీలో...



## పర్ణశాలలో భక్తులకు తప్పని ఇక్కట్లు

పుణ్యస్నానాలకూ ఇబ్బందులు

సీతమ్మసాగర్ పనులు నిలిచిపోవడంతో .. గోదావరి నదిఒడ్డు ప్రాంతం అస్తవ్యస్తం

సీతమ్మ నార చీరల ప్రదేశం వద్ద భక్తులకు సౌకర్యాలు కరువు

పుష్కరఘాట్‌ల వద్ద కంపుకొడుతున్న డ్రస్సింగ్ రూంలు

డ్రెస్సింగ్ రూముల వద్ద తలుపులు విరిగి భక్తుల అగచాట్లు

కాటేజీలు లేక అసంతృప్తితో వెనుతిరుగుతున్న భక్తజనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

# నేటితో పదేళ్లు!

భద్రాచలం, ప్రభాతవార్త :

ఒకటి కాదు .. రెండు కాదు ... ఏకంగా పదేళ్ళ ప్రస్థానం. భద్రాచలం నూతన బ్రిడ్జి శంకుస్థాపన జరిగి కచ్చితంగా నేటికి పదో సంవత్సరం. ఈ బ్రిడ్జి కంటే రాష్ట్రంలో వెనకాల ప్రారంభం అయిన బ్రిడ్జిలన్నీ నిర్మాణం పూర్తి అయ్యాయి. భద్రాచలం కొత్త బ్రిడ్జి నిర్మాణం మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఏజెన్సీ ప్రాంతం అని చిన్న చూపో ... లేక అడిగే నాధుడే లేడనే ధైర్యమో ...? ఏమో కానీ భద్రాచలం బ్రిడ్జిపై ఇన్నాళ్ళ పాటు నిర్లక్ష్యపు నీడలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. ఇటీవల రాష్ట్ర మంత్రి తుమ్మల ఈ బ్రిడ్జి నిర్మాణంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది శ్రీరామనవమికి బ్రిడ్జిపై రాకపోకలు కొనసాగాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో కాస్త బ్రిడ్జి నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. మరి శ్రీరామనవమికి రాకపోకలు వీలు కలిగేనా అన్నది వేచి చూడాల్సిందే.

ఏప్రిల్ 1,2015 భద్రాచలం నూతన బ్రిడ్జికు శంకుస్థాపన

పదేళ్ళుగా సాగుతూనే ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులు


శ్రీరామనవమికి రాకపోకలు సాధ్యమయ్యేనా ?

తుది దశలో బ్రిడ్జి నిర్మాణ పనులు

పాత బ్రిడ్జి సం"గతి" ఏంటి ?



బ్రిడ్జి నిర్మాణం (ఫైల్ ఫోటో)



ప్రస్తుతం 90 శాతం పూర్తి అయిన బ్రిడ్జి పనులు

16 లో..



16 లో..

## 'ఎన్నికల'పై పోలీస్ నిఘా

జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టులు

ఎస్పీ సూచన మేరకు వాహనాల తనిఖీల ముమ్మరం

అక్రమ మద్యం, డబ్బు రవాణా కాకుండా చర్యలు

12 ఇంటర్ స్టేట్, 10 డిస్ట్రిక్ట్ బోర్డర్ చెక్ పోస్టులు

అక్రమంగా నగదు, మద్యం రవాణా చేస్తే క్రిమినల్ కేసులు

కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:

లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో జిల్లా పోలీసులు అలెర్ట్ అయ్యారు. ఎన్నికలు సజావుగా జరిగేలా గట్టి నిఘా ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు దిశానిర్దేశంతో పోలీస్ యంత్రాంగం చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ఎలాంటి అక్రమ మద్యం, డబ్బు రవాణా కాకుండా చూస్తున్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి వచ్చిపోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.50 వేలకు మించి డబ్బు రవాణా చేస్తే వాటిని ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ టీములు, పోలీసులు సీజ్ చేస్తారు.



2వ పేజీలో...

## చంద్రాయపాలెంలో.. పోడు పోరు

పోలీసులపై గిరిజనుల దాడి

దాడిలో సివితో పాటు నలుగురు కానిస్టేబుల్స్‌కు గాయాలు

పోరులో మూడు గ్రామాలకు చెందిన 100 మంది గిరిజనులు

దాడి వెనుక ముగ్గురు కీలక వ్యక్తులు

సత్తుపల్లి, మార్చి 31, ప్రభాతవార్త : సత్తుపల్లి మండలం, బుగ్గపాడు పంచాయతీలోని చంద్రాయపాలెం సమీపంలో పోడు పేరుతో గిరిజనులకు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణ తీవ్ర రూపం దాల్చింది. ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపింది. వన సంరక్షణ సమతులు (విఎస్ఎస్) భూములు చేసుకుంటున్న చంద్రాయపాలెం గిరిజనుల భూముల్లోకి సమీప మూడు గ్రామాలైన బుగ్గపాడు రుద్రాక్షపల్లి, గాంధీ నగర్, రుద్రాక్ష నగర్‌కు చెందిన గిరిజనులు ఆక్రమణలకు దిగడంతో ఇరు వర్గాల మధ్య వివాదం నెలకొంది.

# చంద్రాయపాలెంలో పోడు పోరు

**సత్తుపల్లి, మార్చి 31, ప్రభాతవార్త:**

సత్తుపల్లి మండలం, బగ్గపాడు పంచాయతీలోని చంద్రాయపాలెం సమీపంలో పోడు పేరుతో గిరిజనులకు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణ తీవ్ర రూపం దాల్చింది. ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపింది. వన సంరక్షణ సమతులు (విఎస్ఎస్) భూములు చేసుకుంటున్న చంద్రాయపాలెం గిరిజనుల భూముల్లోకి సమీప మూడు గ్రామాలైన బుగ్గపాడు రుద్రాక్షపల్లి, గాంధీ నగర్, రుద్రాక్ష నగర్‌కు చెందిన గిరిజనులు ఆక్రమణలకు దిగడంతో ఇరు వర్గాల మధ్య వివాదం నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న సిఐ టి. కిరణ్‌తో పాటు నలుగురు సిబ్బంది ప్రదేశం వద్దకు వెళ్లి సద్ది చెప్పేందుకు ప్రయత్నించడంతో పై మూడు గ్రామాలకు చెందిన గిరిజనులు దాదాపు 100 మందికి పైగా పోలీసులను చుట్టు ముట్టి కర్రలు చేతబట్టి దాడులకు దిగడంతో ఆ ప్రాంతమంతా యుద్ధ వాతావరణం నెలకొన్న సంఘటన సత్తుపల్లి మండలం, బుగ్గపాడు పంచాయతీ, చంద్రాయ పాలెం సమీపంలో ఆదివారం జరిగింది. ఆ ప్రదేశంలో బుగ్గపాడు, రుద్రాక్షపల్లి, గాంధీనగర్ గ్రామాలకు చెందిన దాదాపు 100 మందికి పైగా గిరిజనులు సిఐ కిరణ్‌ను టార్గెట్ చేసి కర్రలతో దాడి చేయడానికి వెళ్లడంతో పోలీసులు అడ్డగించినా మహిళలు, పురుషులు కర్రలు చేతబట్టి వెంట బడటంతో సిఐ వారి నుండి తప్పించుకునే ప్రయత్నంలో కింద పడటంతో చేతులతో, కర్రలతో గిరిజనులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడుల్లో వెంట వెళ్లిన కానిస్టేబుల్స్ నరేష్, నర్సింహారావు, సత్యనా రాయణ, కోటి లపై గిరిజనులు దాడులకు పాల్పడటంతో స్వల్పగాయా లైయ్యాయి. గిరిజనులకు సర్ది చె ప్పడానికి విశ్వ ప్రయత్నం చేసినా సిఐని, పోలీసులను గిరిజ నులు లెక్క చే యకుండా దాడులకు పాల్పడం తో ఆ ప్రాంతమంతా ఉద్రిక్తత, ఉత్కంఠ పరిస్థితులు నెలకొంది. ఆదివారం ఉదయం 11. గంటల నుండి మధ్యాహ్నం 1. గంట వరకు దాదాపు 2 గంటల పాటు గిరిజనులకు మరియు పోలీసులకు మధ్య అరుపులు, కేకలతో పాటు ఆ ప్రదేశమంతా ఉరుకులు, పరుగులతో తీవ్ర



స్థాయిలో గలాట నెలకొంది. సిఐని ఒక దశలో ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లడానికి సిబ్బంది ఎక్కి ంచు కునే ప్రయత్నం చేయగా, గిరిజన మహి ళలు కొందరు అడ్డు తగిలి సిఐ నిలిపి దు ర్భాష లాడటం వంటి వీడియోలు వైరల్ కావ డంతో పలువురి సిబ్బందిని ఆవేదనకు గురి చేసింది.

**దాడి వెనుక ముగ్గురు కీలక వ్యక్తులు ....?**

మండలంలోని బుగ్గపాడు పంచాయతీ, చంద్రాయపాలెం సమీపంలోని ఫారెస్టుకు చెందిన దాదాపు 400 ఎకరాల భూమిని వన సంరక్షణ సమతులతో పేరుతో చంద్రాయ పాలెంకు చెందిన గిరిజనులు గత కొంత కాలం నుండి వన సంరక్షణ సమితిలో సాగు చేసకుంటున్నారు. ఈ ప్రదేశంలో విఎస్ఎస్‌కు చెందిన 25 ఎకరాల ఖాళీ భూమిని బుగ్గపాడు, రుద్రాక్షపల్లి, గాంధీనగర్‌కు చెందిన గిరిజనులు ఆక్రమణకు దిగడానికి వస్తున్నారని చంద్రాయపాలెంకు చెందిన గిరిజనులు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. పై మూడు గ్రామాలకు చెందిన దాదాపు 100 మంది పైగా గిరిజనులు ఈ పోడు భూముల ఆక్రమణకు బుగ్గపాడుకు చెందిన ఇద్దరు వ్యక్తులు మరియు సమీపంలోని సరోజినిపురం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వీరి వెనుక ఉండి కీలక పాత్ర పోషిస్తున్నారని చంద్రాయపాలెం గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఈ దాడులకు పాల్పడిన పై మూడు గ్రామాలకు చెందిన వ్యక్తుల్లో 30 మంది గిరిజనులపై పోలీసులు ఆదివారం కేసులు నమోదు చేసినట్లు తెలిసింది. ఈ దాడుల వెనుక కీలక పాత్ర పోషించిన ముగ్గురులో ఇద్దరు గిరిజన యువకులు కాగా, మరో వ్యక్తి అగ్ర కులానికి చెందిన వారిగా విఎస్ఎస్‌కు చెందిన గిరిజనులు పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఇందులో ముగ్గురులో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకోగా, మరో ఇద్దరు వ్యక్తుల కోసం పోలీసులు గాలిస్తున్నట్లు తెలిసింది. విధి నిర్వహణలో ఉన్నటువంటి పోలీసులపై ఎదురుతిరిగి దాడి చేసినందుకుగాను దీనికి ప్రతీకారంగా కల్లూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని సిబ్బంతో ఆయా పై గ్రామాలకు వెళ్లి దాడికి పాల్పడినటువంటి గిరిజనులను గుర్తించి అట్టి గిరిజనులను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి విచారిస్తున్నట్లు తెలిసింది.

**పోలీసుల దాడిపై ప్రభుత్వం ఆరా : -**

.సత్తుపల్లి మండలంలోని చంద్రాయపాలెం గ్రామంలో విధి నిర్వహణలో ఉన్న సిఐ మరియు నలుగురు కానిస్టేబుల్స్‌పై గిరిజనులు దాడికి పాల్పడిన సంఘటన ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఆరా తీస్తున్నట్లు సమాచారం. అదే విధంగా రాష్ట్ర వ్యవసాయ మరియు గిడ్డంగులశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సొంత మండలమైన దమ్మపేట సరిహద్దు గ్రామంలో ఈ సంఘటన జరిగింది.సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ఆయన ఈ సంఘటనపై పూర్వపరాలను పరిశీలించి చట్టాన్ని చేతిలోకి తీసుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రభుత్వం ఆరా తీసి చర్యలు తీసుకునే దిశగా సాగుతుందని తెలిసింది.

## మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి ః ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు,మార్చి 31,ప్రభాతవార్త**

మోడల్ మార్కెట్ తో చిరు వ్యాపారులకు ఉపాధి లభిస్తుందని,మార్కెట్లో సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు.ఆదివారం డివిజన్ కేంద్రంలోని మోడల్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్‌ను స్థానిక ఎమ్మెల్యే యశస్వి ని రెడ్డి సందర్శించారు.కూరగాయల విక్రయ దారులతో మాట్లాడి వ్యాపారం తీరుతెన్నుపై అడిగి తెలుసుకున్నారు.ఆశించిన మేర గిట్టుబాటు కావడం లేదని కూరగాయల అమ్మకం దారులు ఎమ్మెల్యేకు తెలిపారు.మోడల్ మార్కెట్లో నాన్‌వెజ్ అమ్మకాలు అతి త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని,దీనిపై మున్సిపల్ అధికారులతో చర్చిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మూత్రశాలలో త్రాగునీరు విద్యుత్ దీపాలు తదితర సమస్యలను విక్రయదారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తానని హామీనిచ్చారు. అనంతరం విక్రయదారుల వద్ద ఎమ్మెల్యే స్వయంగా కూరగాయలు కొనుగోలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కా ంగ్రెస్ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని,ప్రతి మున్సిపాలిటీలో సమాకృత మార్కెట్ భవన సముదాయాల ను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తుందన్నారు.మున్సిపాలిటీ ప్రజల సౌకర్యార్థం ఒకే దగ్గర అన్ని వసతులతో కూడిన మోడల్ మార్కెట్ ఉండటం గర్వకారణమన్నారు.రూ.3 కోట్ల వ్యయంతో నిర్మించిన మోడల్ వెజ్ నాన్‌వెజ్ మార్కెట్‌తో పట్టన విస్తరణ పట్ల అవగాహన పెంచుకోవాలని భవిష్యత్ తరాలకు సరిపోయే విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించు కోవాల న్నారు. మార్కెట్ పై



భాగములో మీటింగ్ హాల్ ఏర్పాటు చేసుకోవాలని తద్వారా మున్సిపాలిటీకి ఆదాయవనరులు పెరుగుతాయని సూచించారు. మార్కెట్ చుట్టూ ప్రహరీ,మూత్రశాలలు,మంచినీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గం లోని ఏకైక మున్సిపాలిటీ అయిన తొర్రూరును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీనిచ్చారు.ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే అనేక విప్లవాత్మక మార్పులకు పూనుకుందని,ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పట్టన అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కౌన్సిలర్లు తూనం రోజా ప్రభుదాస్,దొంగరి రేవతి శంకర్,కొలుపుల శంకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మెరుగు మల్లేశం గౌడ్,బిక్షం గౌడ్,నల్లపు రాజు,తూనం శ్రావణ్ కుమార్,బిజ్జాల అనిల్,ముద్దసాని సురేష్,ప్రవీణ్ గౌడ్,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్యానికి దూరంగా క్రీడా ప్రాంగణాలు

**ప్రభాతవార్త-పరకాల:**

ఒత్తిడితో కూడిన ఉరుకులు,పరుగుల జీవితంలో మానసిక ఉల్లాసానికి,శారీరక దృఢ త్వానికి, యువత నైపుణ్యాలను వెలికితీయడానికి క్రీడలు తోడ్పడతాయి.క్రీడల్లో గ్రామాల్లోని యువ తను ప్రోత్సహించేందుకు గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాంగణాల పేరుతో 2022 జులైలో క్రీడా మైదానాలను రాష్ట్ర వ్యాప్తంగా ఆర్భా టంగా ప్రారంభించింది.పరకాల మండలం లోని 10 పంచాయతీలలో ఏర్పాటు చేసి క్రీడా మైదానాలు వృధాగానే ఉన్నాయి.అవి అనేక చోట్ల బోర్డులకే పరిమితమయ్యాయి.సరైన స్థలాలు లేక బడి, గుట్టల ఆవరణలో ఏర్పాటు చేశారు. వాలీబాల్, షటిల్, కోకో ఆడేందుకు,వ్యాయామం చేసేందుకు ఇనుప బొంగులు బిగించి కొన్ని చోట్ల బిగించి వదిలేశారు. కొన్ని చోట్ల బిగించకుండానే నిధులను పక్కదారి పట్టించారు.గ్రామాల్లోని యువత ఆడుకునే పరిస్థితి లేదు.ఒక్కో క్రీడా ప్రాంగణానికి రూ.50వేల నుంచి రూ.75 వేల వరకు ఖర్చు చేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక ఎకరం స్థలంలో నిర్మించాల్సి ఉండగా 500 గజాల నుంచి వెయ్యి గజాలలోనే మొక్కుబడిగా ఏర్పాటు చేశారు.పరికరాలు విరిగిపోయాయి.యువకులు ఆటలు ఆడేందుకు ఆసక్తి చూపుతున్నారు. మండ లంలో మండల స్పోర్ట్స్ కమిటీ ఆధ్వర్యంలో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్న ప్రైవేట్ స్థలాల్లో చదును చేసుకుని ఆడుతున్న పట్టించుకునే వారే లేరు.పాఠశాలల స్థలాలు చెరువు గుట్ల వద్ద క్రీడా బోర్డులు ఏర్పాటు చేసి నిధులను పక్కదారి పట్టించారన్న ఆరోప ణలున్నాయి.

# తాగునీరు..సాగు నీరు తరలింపు

**మంచి నీటికి తల్లాడుతున్న పలు గ్రామాలు**

**మిషన్ భగీరథ పైపు కు గడ్డపారతో బుంగలు చేశారా..లేక జైంట్ కాడ లీకేజ్ అయిందా**

**పట్టించుకోకుండా పత్తాలేని అధికారులు**

**కొత్తగూడ మార్చి 31 ప్రభాతవార్త**

మారుమూల ప్రాంత ప్రజలు వ్యాధి భారిన పడకుండా రాష్ట్ర ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ పైపుల ద్వారా మారుమూల గ్రామ ప్రజలకు త్రాగునీరు అందిస్తుంటే మండు టెండలో దాహార్తి కొరకు పలు గ్రామలు ముస్మి, దుర్గారం, లదాయి గడ్డ, రామన్నగూడెం, కుందనపల్లి గ్రామాల మళ్లించే త్రాగునీరు ను రైతులు వ్యవసాయం సాగుకు నీరు కు మళ్లించుకుంటున్న వైనం కొత్తగూడ మండలం లోని చెరువుముందు గ్రామపంచాయితీ తండాలో ఆదివారం చోటు చేసుకుంది. మిషన్ భగీరథ పైపు కు వ్యవసాయ రైతులే గడ్డపారతో బుంగ చేసి నీటిని గత కొన్ని రోజుల నుండి వ్యవసాయానికి మళ్లించుకుంటున్నారా లేక పైపులైన్ జైంట్ కాడ లీకేజీ అయి నీరు వృదాగా పోతుందా అనేది అధికారుల దృష్టీకరించాలి కాని ఏఅధికారి దాని గురించి పటించుకోవడం లేకనే పలు గ్రామాలకు త్రాగునీరు సక్రమంగా రావడం లేదని ప్రజలు గొంతెండి పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# విప్లవోద్యమంలో యాదన్న పాత్ర అనిర్వచనీయం

**ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:** ప్రజాసమస్యల పోరాటాల్లో గండి యాదన్న పాత్ర అనిర్వచనీయమని జీవితాంతం ప్రజా ఉద్యమాలే ఊపిరిగా సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా నాయకుడిగా గండి యాదన్న పోరాటాలు నిర్వహించారని పలువురు నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. నిర్బంధాలకు గురై, పోలీసు కేసులకు ఎదురెడ్డి ఆయన ప్రజల పక్షాన నిలిచారని ఆయన సేవలను గుర్తు చేశారు. ఉద్యమకారుడిగా ప్రజల్లో ఆయనపై ఉన్న విశ్వాసమే నిదర్శనమని పార్టీలో చీలికలు వచ్చినా ఎంచుకున్న మార్గాన్ని మాత్రం విడనాడకుండా సంఘంలో ఎదురయ్యే కష్టాలను



సైతం పక్కన బెట్టి మనోధైర్యంతో ముందుకు సాగిన వ్యక్తిగా అభివర్ణించారు. గండి యాదన్న మృతి పార్టీతోపాటు ప్రజలకు తీవ్ర నష్టమన్నారు. గండి యాదన్నను ఆదర్శంగా తీసుకుని పార్టీలకు అతీతంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు. అనంతరం గండి యాదన్న అంతిమ వీడ్కోలు నిర్వహించి ఆయనకు పార్టీ సభ్యులు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, అరునక్క, న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆవునూరి మధు, తుపాకుల నాగేశ్వర్‌రావు, ప్రకాశ్, బొగ్గారపు సంగయ్య, కొక్కు సారంగపాణి, ఇతర పార్టీ నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## వైభవంగా ఈస్టర్ డే వేడుకలు



**కామేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:** కామేపల్లి మండలంలో క్రైస్తవ సోదరులు ఈస్టర్‌డే వేడుకలను ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సవాలతో నిర్వహించారు. లోకరక్షకుడైన ఏసుక్రీస్తు ప్రపంచ మానవాళి పాపవిమోచనకై తన 33వ ఏట శిలువపై సజీవ మరణం పొంది మూడవ రోజు తిరిగి లేవడంను పురస్కరించుకొని వేడుకలను కన్నులపండుగగా జరుపుకున్నారు. వేడుకలను పురస్కరించుకొని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తు పునరుతానం సందర్భంగా రూపొందించిన గీతాలను ఆలపించారు. కామేపల్లి పరిశుద్ధ పౌలు దేవాలయం, కొత్తలింగాల బాలయేసు మందిరం, గోపాలపురం నిరీక్షణ మందిరం, క్వర్రి గ్రేస్ మినిస్ట్రీస్‌లలో జరిగింది. ప్రత్యేక ప్రార్థనలకు హాజరైన క్రైస్తవ సోదరులకు ఈస్టర్‌డే విశిష్టతను విచారణ గురువులు రెవ. రెండ్ మ్యారియో, ఫాస్టేట్ చైర్మెన్ ప్రతాప్, పాస్టర్ జెల్లా దేవమణి, మేరీలు వివరించి క్రీస్తు సందేశంను ఇచ్చారు. జీసస్ సందేశానికి అనుగుణంగా క్రమశిక్షణతో మెలిగి ఆదర్శంగా జీవించాలని ఆకాంక్షించారు. అదే విధంగా మండల వ్యాప్తంగా వివిధ చర్చిలలో ఈస్టర్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాస్టర్లు ఎన్నమాల శ్యాంసుందర్, జాటోత్ జాయ్ లూసీ, ఎస్. యోహాన్, డి. ప్రభుదాస్, కొత్తగట్టు ఏలిషా శ్రీనివాస్, జాన్‌సన్, డి. సుందరం, సంఘపెద్దలు పగిడిపల్లి ప్రభాకర్, అంతోటి అచ్చయ్య, వై. శాంతయ్య, ఎ. నిర్మ, వై. సుశీల, డానియేల్, బియ్యని జీవరత్నం, దోమల బాలశౌరి, వై. జ్ఞానమ్మ, వై. వల్లమయ్య, నూకల కుమారి, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు. కాగా ఈస్టర్‌డే వేడుకలను పురస్కరించుకొని పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. క్రైస్తవ సోదరులకు, పేదలకు పండ్లు, స్వీట్లను కూడా పంపిణీ చేశారు.

## ఐపిఎల్ క్రికెట్ టోర్నీ బెట్టింగ్‌పై నిఘా

**తిరుమలగిరి, మార్చి31, ప్రభాతవార్త:-** ఐపిఎల్ క్రికెట్ నిర్వహణ సందర్భంగా మండలంలో బెట్టింగ్ లాంటి వాటిపై పోలీస్‌శాఖ నిఘా ఉంచిందని ఎస్సై సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బెట్టింగ్ అనేది ఒక విష సంస్కృతి అని దీనివల్ల జీవితాలు ఆర్థికంగా నష్టపోయి, కుటుంబాలు నాశనం అవుతున్నాయని బెట్టింగ్ సంస్కృతికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని ముఖ్యంగా యువత బెట్టింగ్ మాఫియా మాయలో పడవద్దు అని ఆయన కోరారు. ఇది అత్యంత ప్రమాదకరమైన వ్యసనం అన్నారు. బెట్టింగ్ యాప్స్, ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ప్రత్యక్ష బెట్టింగ్‌లపై నిఘా ఉంచాము అన్నారు. పౌరులను యువతను, విద్యార్థులను ఎవరైనా బెట్టింగులకు ప్రోత్సహించిన బెట్టింగ్‌లు పెట్టడానికి ప్రలోభాలకు గురిచేసిన అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల యువత యొక్క నడవడికపై ఆర్థికపరమైన అవసరాలపై గమనిస్తూ ఉండాలని కోరారు. బెట్టింగ్‌లకు పాల్పడేవారి బెట్టింగ్ నిర్వాహకులు, మధ్యవర్తులు ఎవరైనా ఉంటే ఎలాంటి వారి సమాచారం స్థానిక పోలీసు అధికారులకు డయల్ 100కు సూర్యాపేట జిల్లా పోలీస్ కంట్రోల్‌రూం నెంబర్‌కు 8712686026కు సమాచారం ఇవ్వాలని

## మండలంలో మల్లిబాబు యాదవ్ పర్యటన



**కామేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:** డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆదివారం వివిధ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను, పుష్పాలంకరణలో చిరంజీవిలకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కామేపల్లి మండలం బండిపాడు గ్రామానికి చెందిన జాటోత్ మంగ్త్, అంజమ్మల కుమారుడు హరికిషన్ అఖిల వివాహం బండిపాడు గ్రామంలో లోహిత, వర్షశ్రీల ఓణీల అలంకరణ వేడుకలలో మల్లిబాబు యాదవ్ పాల్గొని చిరంజీవిలను ఆశీర్వదించారు. రాబోయే 2రోజులలో అధికంగా ఎండలు ఎక్కువగా ఉంటున్నాయని వాతావరణ శాఖ చెబుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సాధ్యమైనంత వరకు ఇండ్లలో ఉండటానికి ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు లాల్‌సింగ్, గుగులోతు బాసు, నాగరాజు, గుగులోతు రాకేష్, గుగులోతు కిషన్, జాటోత్ రాము, బాల, ఫారెస్ట్ ఆఫీసర్ అరపిన్ని వెంకటేశ్వర్లు, మేకల సుగుణరావు, అల్లిక నర్సయ్య, పరిమిశెట్టి సాంబయ్య, కేతబోయిన రాంబాబు, మేకల మల్లికార్జునరావు, సురేష్, సాయి పాల్గొన్నారు.

## ఇరువురి విద్యార్థులకు పాలేరు నవోదయలో సీట్లు

**కామేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం కొత్తలింగాల శ్రీ సాయి వివేక భారతి స్కూల్ విద్యార్థులు పాలేరు నవోదయలో సీట్లు సాధించారు. అందుకు సంబంధించిన వివరాలు ఇలా





ఉన్నాయి...2023-24వ సంవత్సరంలో పాలేరు నవోదయలో విద్యార్థులు గండికోట మల్లీశ్వరి (జాస్తిపల్లి) హాల్ టికెట్ నెంబర్ 3465144, గుగులోత్ భార్గవ్ (బండిపాడు) హాల్ టికెట్ నెంబర్ 3465201 సీట్లు సాధించారు. ఇరువురు విద్యార్థులను ఆ స్కూల్ కరస్పాండెంట్ కొమ్మినేని వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు ఆదివారం అభినందించి వారి ప్రతిభను ప్రశంసించారు.

## ఈస్టర్ వేడుకల్లో జాయి లూసీ



**కామేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం ముచ్చర్ల మాజీ సర్పంచ్ జాటోత్ జాయిలూసీ ఆధ్వర్యంలో ఆదివారం ఈస్టర్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈస్టర్ డే విశిష్టతను వివరించి క్రీస్తు సందేశాన్ని ఆమె చాటి చెప్పారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**నేలకొండపల్లి, మార్చి 31 - ప్రభాతవార్త:**



గువ్వలగూడెం గ్రామం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎల్లయ్య (50) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ముదిగొండ మండలం లోనిమేడేపల్లి గ్రామంకు చెందిన ఎల్లయ్య అనే వ్యక్తి తన మోటారు సైకిల్ పై నేలకొండపల్లి వైపుకు వస్తుండగా మార్గమధ్యలో గువ్వలగూడెం గ్రామం వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు చెప్పారు. ప్రమాదం జరిగిన స్థలంకు పోలీసులు చేరుకుని కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆటోను ఢీకొట్టిన కారు

**చంద్రుగొండ, మార్చి 31 - ప్రభాతవార్త:**





మండలంలోని తిప్పనపల్లి గ్రామ శివారులో ఆదివారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. కొత్తగూడెం వైపు నుంచి చంద్రుగొండ వస్తున్న ఆటోను వీఎం బంజర్ నుంచి కొత్తగూడెం వైపు వెళ్తున్న కారు బలంగా ఢీ కొట్టింది. ఆటో రోడ్డు పక్కకు పల్టీ కొట్టింది. దీంతో ఆటోలో ఉన్న రామవరానికి చెందిన కే.కుమార్‌కు గాయాలు కావడంతో వెంటనే స్థానికులు 108కు సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది అక్కడికి చేరుకొని ఈఎంటీ రమేష్, పైలెట్ నరసింహారావులు క్షతగాత్రుని కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

## విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి...మరొకరి పరిస్థితి విషమం

**ములకలపల్లి, మార్చి 31 ప్రభాతవార్త :**



పొట్టకూటి కోసం రాష్ట్రం దాటి వెళ్లి ఒక యువకుడు అనంతలోకాలకు వెళ్లగా మరొకరి పరిస్థితి సీరియస్‌గా ఉన్న సంఘటన కడప జిల్లా పులివెందులలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని కొత్తగంగారం శివారు అల్లిగుంపునకు చెందిన పెనుబల్లి సాగర్(19), జగన్నాధపురం గ్రామానికి చెందిన ఈసం లక్ష్మణ్‌లు కరెంటు స్తంభాల్లో వైరింగ్ పని నిమిత్తం ఏపీలోని కడపజిల్లా పులివెందులకు వెళ్లారు. పనులు చేస్తుండగా పెనుబల్లి సాగర్ విద్యుత్ షాక్ తగిలి మృతిచెందగా ఈసం లక్ష్మణ్‌కు తీవ్రగాయాలయ్యాయి. సాగర్ మృతితో అల్లిగుంపులో కుటుంబసభ్యుల రోధనలతో మిన్నంటిపోయింది.

## ఫోక్సో కేసులో ప్రధానోపాధ్యాయుడి అరెస్టు

**మధిరరూరల్, మార్చి 31, ప్రభాతవార్త:** మధిర మునిసిపాలిటీ పరిధిలోని మడుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయు సాధుసమాధానంపై ఆపాఠశాలలో 9,10తరగతుల విద్యార్థినులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ నిర్వహించారు. ఈమేరకు సాధుసమాధానంను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు మధిర పట్టణ ఎస్ఐ డి.సంధ్య తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు

**నల్గొండ మార్చి31, ప్రభాతవార్త:-** భక్తి శ్రద్ధలతో ఏసుక్రీస్తు నామ స్మరణతో క్రైస్తవ సోదరులు ఆదివారం ఈస్టర్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ పట్టణంలోని మర్రిగూడ బైపాస్ వద్ద గల కల్వారి కరుణ చర్చిలో ఈస్టర్ సందర్భంగా డాక్టర్ వినాయకరావు డాక్టర్ రూప్సీరాణి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రభు ఈ లోకాన్ని రక్షించడానికి వచ్చి శిలువలో మరణించి మూడవరోజు సమాధి నుంచి తిరిగి లేచిన దినము ఈస్టర్ పండుగ అని అన్నారు. క్రీస్తు మన అందరి పాపాముల తొలగించుటకు తన ప్రాణాన్ని పణంగా పెట్టారన్నారు. ఏసు బోధనలు మానవాళికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.




# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్య ధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణ తంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామ చంద్రస్వామి వార్లను చూస్తూ తరించి పోయారు. వేద పండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## కిట్స్ క్యాప్టివేషన్ పాఠశాల విద్యార్థి ప్రతిభ

### -నవోదయ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న కిట్స్ క్యాప్టివేషన్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని కూయం గాయత్రి ప్రతిభను చాటింది. 2024 జనవరి 21వ తేదీన జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షలో ఆ విద్యార్థిని ఉత్తీర్ణత సాధించి సత్తా చాటింది. మండల పరిధిలోని చిన్ననల్లబెల్లి గ్రామానికి చెందిన పూనెం వెంకటేశ్వరరావు, వెంకట కళ్యాణి ఆదివాసీ దంపతుల కుమార్తె గాయత్రి నవోదయ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడంపై పాఠశాల ఉపాధ్యాయులు పలువురు అభినందించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జవహార్ నవోదయ విద్యాలయానికి కేవలం 80 సీట్లు మాత్రమే ఉండగా అందులో పూనెం గాయత్రి సీటు సంపాదించుకోవడం హర్షించదగ్గ విషయమని విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంలో పాఠశాల యాజమాన్యం తీసుకున్న శ్రద్ధపై పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఆ విద్యార్థికి శిక్షణ ఇచ్చిన కిట్స్ క్యాప్టివేషన్ పాఠశాల ప్రిన్సిపల్ మజ్జి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయురాలు వేముల నాగకావ్యలను తల్లిదండ్రులు అభినందించారు.

## ఈస్టర్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు చర్చిల్లో క్రిష్టియన్‌లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మానవాళి పాప పరిహారార్ధం క్రీస్తు శిలువాలో ఏకమై మూడవ రోజైన ఆదివారం పునఃరుధ్ధారుడు అయినందున అందరూ క్రైస్తవులందరూ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కే.ఎన్.పేటలో ఉన్న పురాతన చర్చిలో కే.ఎన్.పేట, ములకపాడు వర్క్‌షాపు తదితర గ్రామాలకు చెందిన క్రిష్టియన్‌లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ రెవరెండ్ యోహన్, కమిటీ సభ్యులు జీ.కిషోర్, టీ.రాజేష్, జీ.రమవరకుమార్, పలువురు సంఘ సభ్యులు క్రిష్టియన్‌లు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగదేవత విగ్రహ ప్రతిష్ట

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిధిలోని నడికుడి గ్రామంలో షష్టి ఆదివారాన్ని పురస్కరి ంచుకుని దేవరబాల నర్సింహారావు గృహ సమీపంలో ఉన్న నాగులమ్మ అమ్మవారి దేవాలయంలో నాగదేవత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. నాగదోష పరిహారార్ధం భక్తులు, గ్రామస్తుల సమక్షంలో అర్చకుడు రాఘవశర్మ, శాస్త్రయుక్తంగా నాగదేవత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాక వెంకటేశ్వరరావు, పలువురు గ్రామపెద్దలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం, నర్సాపురం, లచ్చిగూడెం విద్యుత్ ఫ్లీడర్‌కు సంబంధించి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దుమ్ముగూడెం మండల విద్యుత్ శాఖ ఏఈ మోహన్‌రెడ్డి, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మత్తుల దృష్ట్యా నర్సాపురం ఫ్లీడర్, లచ్చిగూడెం సబ్‌స్టేషన్, దుమ్ముగూడెం ఫ్లీడర్ పరిధిలోని గ్రామాలకు సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సమాజాభివృద్ధిలో గురువు పాత్ర కీలకం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



మొరంపల్లి బంజర జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం కొండ్రు వెంకటేశ్వర్లు పదవి విరమణ సన్మాన సభలో ఆదివారం దంపతులను జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత శాలువాతో ఘనంగా సన్మానించి, మెమెంటోను సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయలుపై ఉందనానరు. అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి చాలా బాధ్యత కలిగిందని అన్నారు. ఉపాధ్యాయుడు ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా వృత్తి నిర్వహనలో రాజీ లేకుండా పనిచేస్తాడని తెలిపారు. ఎవరికైనా వారు అందించిన సేవలు గుర్తింపు నిస్తాయన్నారు. పదవి విరమణ అనంతరం వారి జీవితం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంటూ భగవంతుడు ఆశీస్సులు ఉండాలని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడగం లక్ష్మీనారాయణ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తుల రామకొండారెడ్డి, గంగుల చంద్రశేఖర్ రెడ్డి, మూల వెంకటరెడ్డి, దుగ్గిరెడ్డి బాల నారాయణ రెడ్డి, నేస్తం ట్రస్ట్ సభ్యులు సంకా సురేష్, స్థానిక గ్రామస్తులు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*



భద్రాచలం పట్టణంలో జగదీష్ కాలనీలో ఉన్నటువంటి స్థానిక సమస్యలపై కాలనీ వాసులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి వినతిపత్రం సమర్పించారు. అనంతరం పలు సమస్యలపై అధికారులతో మాట్లాడి త్వరలో కాలనీ పర్యటనకు వచ్చి సమస్యలు పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్, అయినాల రామకృష్ణ, కాలనీ వాస్తవ్యులు లక్ష్మణ్ రెడ్డి, కరీం, మహిళలు పాల్గొన్నారు.

## బ్రిలియంట్‌లో ఘనంగా అంబరాన్నంటిన వార్షికోత్సవ సంబరాలు

*సారపాక ప్రభాతవార్త:*



స్థానిక సారపాక బ్రిలియంట్ స్కూల్, కాలేజ్ నందు 19వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఐఎన్‌టియుసీ లీడర్ మారం వెంకటేశ్వర రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, సీనియర్ జర్నలిస్ట్, నెహ్రూ కప్ ఫౌండర్ వెంకట బాలయోగి, సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల యాజమాన్యం, ముఖ్య అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఇటీవల రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, ఒలంపియాడ్, ఎస్ఎఫ్ఐ చెకుముకి వంటి పోటీ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు తలిదండ్రులకు ఎమ్మెల్యేచే సన్మానం చేపించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు మంచి నడవడితో విద్యనభ్యసించి తల్లిదండ్రులకు పాఠశాలకు దేశానికి మంచి పేరు తేవాలని కోరారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను గుర్తించి వారిని అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లాలని, అనునిత్యం బిఎన్ఆర్ కృషి చేస్తూనే వారిని సంస్కృతి సంప్రదాయాలకు తగినట్టుగా తయారు చేయడంలో ముందుంటారన్నారు. పిల్లలు క్రమశిక్షణతో చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని పేర్కొన్నారు. కెరీర్‌లో సక్సెస్ అవ్వాలంటే విద్యాసంస్థ విభిన్నమైన పోటీ పరీక్షలకు విద్యార్థులను తయారు చేస్తూ వారిని యూనివర్సిటీ స్థాయిలో ప్లేస్మెంట్ ఉన్న కాలేజీలోను సీట్లు సాధించేలా చేయడం మనందరం గర్వించ దగ్గ మరో గొప్ప విషయంగా చెప్పుకోవాలి. మన ఏజెన్సీలో విద్యార్థులకు ఇలాంటి గొప్ప అవకాశాలు కల్పిస్తూ వారిని అన్ని రకాలుగా ప్రోత్సహిస్తున్నందుకు గర్వంగా ఉందంటూ బీఎన్ఆర్‌ని ఎంతగానో ప్రశంసించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.

## ఏప్రిల్‌లో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఎన్నికలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:*

భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి జీయర్ మఠం నందు ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ చతుర్ధ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు చారుగుళ్ల శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన జిల్లా అధ్యక్ష ఎన్నికలు ఏప్రిల్ 2024లో నిర్వహిస్తామని తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నటువంటి ఆర్యవైశ్య మహాసభ మండల పట్టణ నూతన, మాజీ మండల పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కోశాధికారులకు సన్మాన కార్యక్రమం, అదేవిధంగా జిల్లా మహాసభ మహిళా విభాగ్ యువజన సంఘం సభ్యులకు దుశ్శాలువాతో సన్మానించి, శ్రీ సీతారామచంద్ర స్వామివారి ప్రతిమతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పల్లెర్ల చంద్రశేఖర్, చింతల వినోద్‌కుమార్,, యశోద రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# విస్‌డామ్ స్కూల్లో గ్రాడ్యుయేషన్,యాన్యువల్ డే సెలబ్రేషన్స్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే

నర్సంపేట, మార్చి 31, (ప్రభాతవార్త)

నర్సంపేట పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థలైన విస్డామ్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ మరియు యాన్యువల్ డే సెలబ్రేషన్స్ లో ముఖ్య అతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ సరస్వతి దేవి ఆశీస్సులతో చిన్నారులందరి జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని అదేవిధంగా విద్య ద్వారానే సమాజం



అభివృద్ధి సాదిస్తుంది.విద్య ద్వారానే విద్యార్థులు అందరూ సంస్కారవంతులుగా సమాజంలో తయారవుతారు.విద్య గౌరవాన్ని పెంచుతుందన్నారు.విద్య ప్రతి ఒక్కరిని సమాజంలో అత్యున్నత స్థాయిలో నిలబెడుతుందని అన్నారు.కనుక విద్యార్థులందరూ మంచి విద్యను అభ్యసించి భావి భారత పౌరులుగా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## నర్సంపేట న్యూరో సెంటర్,న్యూరో లాబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నర్సంపేట, మార్చి 31, (ప్రభాతవార్త)



నర్సంపేట పట్టణంలోని అన్ని సౌకర్యాలతో నెక్కొండ రోడ్‌లో నిర్మితమయిన నర్సంపేట న్యూరో సెంటర్‌ను నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఇక్కడ న్యూరో సమస్యలతో అనేకమంది ఇబ్బందిపడి దూరంలో ఉన్న వరంగల్, హనుమకొండకి వెళ్లే వారని ప్రస్తుతం అనుభవం ఉన్న యువ న్యూరో డియం అమృత్ రెడ్డి అందుబాటులోఉంటారని నర్సంపేట డివిజన్ ప్రజలు వీరి సేవలు సద్వినియోగం చేసుకుని న్యూరో సమస్యల నుండి ఉపశమనం పొందాలని అన్నారు.వారితో పాటు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజారాం, ప్రధాన కార్యదర్శి జయుడు, డా.మనోజ్ లాల్, డా.మోహన్ రావు, డా.కాసర్ల తిరుపతి రెడ్డి, రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి, కామిడి సతీష్ రెడ్డి, ఉపేందర్ రావు, ఎర్ర యాకుబ్ రెడ్డి కౌన్సిలర్ కీర్తి, కంది గోపాల్ రెడ్డి, ఎర్ర జగన్ మోహన్ రెడ్డి, మాదుగుల పాపి రెడ్డి, నల్ల రాజిరెడ్డి, అమృత్ రెడ్డి తల్లిదండ్రులు వెంకట్ రెడ్డి, పుష్పలీల, సోదరుడు అచ్యుత్ రెడ్డి, గాయత్రి, రావుల సురేందర్ రెడినడ, ఎదునోతుల శోభారంగారెడ్డి, కిషన్ రెడ్డి, జై హింద్ రెడ్డి, కోమండ్ల గోపాల్ రెడ్డి, చందు పట్ల వెంకట్ రాం రెడ్డి, టెక్నీషియన్ ఓంకార్, రఘు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి మిర్చి బస్తాలు దగ్ధం

దుగ్గొండి, మార్చి 31, (ప్రభాతవార్త)



ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు తగిలి మిర్చి బస్తాలు దగ్ధమైన సంఘటన శనివారం రాత్రి తిమ్మంపేటలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మహ్మదాపురం



గ్రామానికి చెందిన కొంత మంది రైతులు స్థానికంగా మిర్చి పంటకు మార్కెట్‌లో ధర లేకపోవడంతో రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడులు రాక రైతులు మిర్చి బస్తాలను లారీలో నిలుపుకొని రాత్రి నాగాపూర్‌కు వెళుతున్న క్రమంలో తిమ్మంపేట రాగానే మిర్చి బస్తాల లోడ్‌కు వైర్లు తగిలి ఒకేసారి మంటలు లేచాయి. స్థానికులు గమనించి లారీ ఆపి మంటలు ఆర్పివేశారు. దీంతో కొన్ని బస్తాలు మిర్చి కాలిపోయిందన్నారు.

## ప్రైవేట్ స్కూల్ ఆగడాలపై వరంగల్ జిల్లా కలెక్టర్ స్పందించాలి

నర్సంపేట, మార్చి 31, (ప్రభాతవార్త)



ప్రైవేట్ స్కూల్ ఆగడాలపై వరంగల్ జిల్లా కలెక్టర్ స్పందించాల్సిందిగా ఏబీవీఎస్ఎఫ్ సంఘం తరపున విజ్ఞప్తి చేశారు.నర్సంపేట నియోజకవర్గం మొన్న చెన్నారావుపేట నిన్న ఖానాపూర్ మండలంలోని బుధరావుపేట గ్రామంలో ఉన్న బ్రిలియంట్ స్కూల్లో చదువుతున్న విద్యార్థిని పై చితకబాదిన సంఘటనపై ఏబీవీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ స్కూల్‌తో పాటు ప్రైవేట్ స్కూల్లో మెరుగైన విద్య అవకాశాలతో పాటు విద్యార్థులకు నాణ్యతమైన విద్య అందివాల్సిందిగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ వరంగల్ జిల్లాలోని విద్య హక్కు చట్టం ప్రకారం ఆదేశాలు పక్కకు పెట్టి ఇష్టానుసారంగా చిన్న పిల్లలను కొట్టిన సంఘటనలు అనేకమని అన్నారు.ఇట్టి విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారికి సకాలంలో సమస్య తెలియపరచడం కోసం గ్రామీణ ప్రాంతం నుండి జిల్లా కార్యాలయం వెళ్లిన సందర్భంగా మరియు అధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థి సంఘం నాయకులు ఫోన్ చేసినప్పటికీ లిఫ్ట్ చేయకుండా విద్యార్థుల సమస్యలు పట్టించుకోకపోవడం గత రెండు నెలల క్రితం వరంగల్ జిల్లా కలెక్టర్‌కి గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ మార్పులేదు నిన్న ఖానాపూర్ మండలంలోని బుధరావుపేట గ్రామంలోని బ్రిలియంట్ స్కూల్లో విద్యార్థిని చితకబాదిన సంఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న బ్రిలియంట్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని విద్యార్థినికి న్యాయం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్‌ని కోరుతున్నామని అన్నారు.

## సమస్యల సాధన పీఆర్‌టీయుతోనే సాధ్యం

నల్లబెల్లి, మార్చి 31, (ప్రభాతవార్త)

ఉపాధ్యాయుల సమస్యల సాధన పీఆర్‌టియుటీఎస్‌తోనే సాధ్యమని బాధిత ఉపాధ్యాయ కుటుంబాలకు అండగా ఉండడం పీఆర్‌టీయూ టీఎస్‌తోనే సాధ్యమని రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. నల్లబెల్లి మండలంలో పనిచేస్తున్న కృష్ణమూర్తి పీజీహెచ్ఎం, మేడపల్లి జీ.బిక్షపతి, ఎస్‌జీటీ, ఎంపీపీఎస్ నల్లబెల్లి ఏసీబీ రైడ్ చేయు సందర్భంతో సహాయకులుగా వెళుతున్నటువంటి కారు ప్రమాదానికి గురై వారి ఇరువురు తీవ్రంగా గాయపడగా పిఆర్‌టియుటిఎస్ నల్లబెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి సుమారు 1,25,000ల రూపాయల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర అధ్యక్షులు పింగిళి శ్రీపాల్‌రెడ్డి చేతుల మీదుగా వారి ఇరువురి కుటుంబాలకు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ పిఆర్‌టియు టీఎస్ ఎల్లప్పుడు ఉపాధ్యాయ సమస్యల సాధనలో ముందుంటుందని, అదేవిధంగా వారి కుటుంబాలకు ఎటువంటి ఆపద జరిగిన వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడు పిఆర్‌టియు టివిఎస్ సంఘం వెన్నుదన్నుగా ఉంటూ తగిన ఆర్థిక సహాయం చేస్తూ, వారికి ఎల్లప్పుడు తోడుగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి



రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గఫార్, కరీంనగర్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జాలి రాఘవరెడ్డి, నల్లబెల్లి మండల అధ్యక్షులు నక్కిరెడ్డి మహేందర్, ప్రధాన కారనయదర్శి ఉడుత రాజేందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పోలోజు బిక్షపతి గౌని చంద్రశేఖర్, చిట్టిరెడ్డి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో సీటు సాధించిన మధిర సెయింట్ ఫ్రాన్సిస్ విద్యార్థి

మధిరరూరల్, మార్చి 31, (ప్రభాతవార్త):



శనివారం విడుదల చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఎంట్రెన్స్ ఫలితాల్లో మధిర విద్యార్థి బొల్లెద్దు రిషి ఇంటర్లో ఫ్రీ సీటు లభించింది. హైదరాబాద్ గౌలిదొడ్డి సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రెండు లెవల్స్ లో రిషి అత్యుత్తమ ప్రతిభ కనపరిచి సీటు సంపాదించాడు. రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉన్న ఈ కళాశాలలో సీటు సాధించటం అంటే ఒక రకంగా విద్యార్థి ప్రతిభకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఈ కళాశాలలో ఐఐటీ, జేఈఈ, ఎంసెట్లో ఉత్తమ శిక్షణ ఇవ్వబడుతుంది. ప్రతిభ కలిగిన ఈ కళాశాలలో సీటు సంపాదించిన రిషిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, కరస్పాండెంట్, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

## శౌరి సేవలు చిరస్మరణీయం



మధిరరూరల్, మార్చి 31, (ప్రభాతవార్త):

మధిర టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సబ్‌ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ ఆదివారం ఉద్యోగవిరమణ చేసిన రాయపూడి శౌరి సేవలు చిరస్మరణీయమని వైరా ఏసీపీ ఎం.ఎ.రెహ్మాన్ కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుశాఖలో సుమారు 35సంవత్సరాలుగా సేవలు అందించి అధికారులు, తోటి ఉద్యోగుల మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. అనంతరం శౌరిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐ డి.మధు, టౌన్, రూరల్ ఎస్ఐలు సంధ్య, లక్ష్మీభార్గవి, పోలీసు సిబ్బంది, శౌరి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు




చెన్నారావుపేట, మార్చి 31, (ప్రభాతవార్త)

ఈస్టర్ పర్వదిన వేడుకలను క్రైస్తవులు ఆదివారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. యేసు క్రీస్తు సిల్వ వేసిన అనంతరం క్రీస్తు పునర్ జన్మించిన రోజును ఈ స్టర్ పండుగగా జరుపుకుంటారు. ఇందుకోసం ఆదివారం తెల్లవారు జామునే మండలంలోని చెన్నారావుపేట, తిమ్మరాయినిపహాడ్, నెంబర్ వన్ కాలనీ, క్రీస్తునగర్, జల్లి, గురిజాల, లింగగిరి, అక్కల్‌చెడ తదితర గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయా చర్చీలను పూలతో సుందరంగా అలంకరించారు. ఈ సంర్భంగా తిమ్మరాయినిపహాడ్ చర్చి గురువు యాగారెడ్డి, సీఎస్ఐ చర్చి ఫాస్టర్ రెవ. ఇనుగాల సహోదర్‌లు భక్తులకు క్రీస్తు సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ మైత్రి సంఘం అధ్యక్షురాలు స్వప్న, వరంగల్ గ్రూప్ సెక్రటరి ఆకుల అశోక్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బండారి బిక్షపతి, ఇవాంజలి, గట్ల రవీందర్, గట్ల హానుక్, మంజుల, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# గూడెంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

## సంబురాల్లో పాల్గొన్న సీఎస్ఐ బిషప్

కొత్తగూడెం, మార్చి 31 - ప్రభాతవార్త:

ఏసుక్రీస్తు శిలువ మరణం పొంది మూడవ దినమున తిరిగి లేచిన సందర్భాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు ఈస్టర్‌గా జరుపుకున్నారు. కొత్తగూడెం సీఎస్ఐ పరిశుద్ధ దేవాలయంలో ఏసుక్రీస్తు పునరుత్థాన వేడుకల్లో సీఎస్ఐ డోర్నకల్ బిషప్ రెవరెండ్ డాక్టర్ కే.పద్మారావు, బిషప్ అమ్మ రెవరెండ్ కే.విజయకుమారి పద్మారావులు పాల్గొని క్రీస్తు



పునరుత్థాన విశిష్టతను, దాని ద్వారా వచ్చిన లోక రక్షణా సందేశాన్ని, సువార్తను ప్రకటించి విశ్వాసులను పునరుత్తేజితులను చేశారు. ఈ వేడుకల్లో కొత్తగూడెం పట్టణ, చుట్టుపక్కల గ్రామాల నుంచి వేల సంఖ్యలో విశ్వాసులు



పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ వేడుకల్లో స్థానిక సంఘ కాపరి రెవరెండ్ అభిజిత్ భీమాల, డికెనెస్ అర్పిత, కార్యదర్శి జాన్ రవీంద్రకుమార్, సోలమాన్ రాజు, సింగరేణి గ్రూప్ కోశాదికారి అబ్రహాం, సంఘ సహాయకులు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

## - జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:

ఉద్యోగవిరమణ తర్వాత వారి శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఏఎస్సై ప్రసాద్ పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సన్మానించి జ్ఞాపికను అందజేశారు.





పట్టణంలోని పీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని మాట్లాడుతూ... గత 35 సంవత్సరాలుగా జిల్లా పోలీస్ శాఖలో నిజాయితీగా బాధ్యతతో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందుతున్న ఏఎస్సైకి అభినందనలు తెలిపారు. తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని అన్నారు. పోలీస్‌శాఖలో పనిచేస్తూ ప్రత్యక్షంగా ప్రజలకు సేవ చేయడం గొప్ప వరమని అన్నారు. నిబద్ధత, బాధ్యతతో విధులు నిర్వర్తించే వారికి ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, సీఐలు నాగరాజు, వెంకటేశ్వర్లు, కరుణాకర్, శివప్రసాద్, రమేష్, ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు రమణారెడ్డి, ప్రవీణ్, ట్రాఫిక్ ఎస్సైలు నరేష్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు,



సిబ్బంది పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైపు లీకేజితో వృధాగా పోతున్న నీరు

-మరోవైపు వేసవితో నీరు దొరుకక కొట్టుమిట్టాడుతున్న ప్రజలు

-నాలుగు రోజులుగా వృధా అవుతున్న నీరు

-బురుదమయమైన రోడ్డుతో జ్యోతిబసు కాలనీవాసుల ఇక్కట్లు

-చోద్యం చూస్తున్న సంబందిత అధికారులు

మహబూబాబాద్,మార్చి31,ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలో ఆర్తిగార్డెన్ సమీపంలోని జ్యోతిబసునగర్ కాలనీ వద్ద మిషన్ భగీరథ పైపు లీకేజి కావడంతో గత నాలుగు రోజుల నుండి నీరు వృధాగా పోతుంది. ప్రజలు కాలనీ లోపలకి వెళ్లాలంటె నానా ఇబ్బందులు పడాల్సి వస్తుందని కాలనీవాసులు అంటున్నారు. గత వారం రోజుల క్రితమే జిల్లా కలెక్టర్ వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులకు



ఆదేశించిన సంగతి ప్రజలకు విదితమే. అసలే అంతంత మాత్రానా వచ్చే నీరు పైప్ లీకేజీతో ఇలా వృధా కావడంతో ప్రజలకు నీరు సరిపోక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పైప్ లికేజి అయిన వెంటనే కొందరు కాలనీవాసులు సంబందిత అధికారులకు సమాచారం ఇచ్చినా వారు వచ్చి పైప్‌లను పరిశీలించి మరామత్తు చేశామని చెప్పి వెళ్లిపోయారు. మరుసటి రోజు అదేవిధంగా మళ్లీ పైప్ లికెజితో నీరు వృదా అవుతుందని ప్రజలు చెబుతున్నారు. రోడ్డుకు పక్కనే ఉన్న ఇంటి యజమాని మాకు నీరు రావడం లేదని చెప్పినా ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్య దోరణిలో వెళ్లిపోయారని ఆరోపించారు. ప్రధాన రహదారిపై లీకేజి నీరు పోవడంతో అంతా బురదమయం అయిందని వచ్చిపోయే వాహనదారులు స్కిడ్ అయి ప్రమాధానికి గురయ్యే అవకాశం ఉందని వెంటనే మరామత్తులు చేయాలని సంబందిత అధికారులను కోరారు. అదేవిధంగా జ్యోతిబసునగర్ కాలని లోపలకి వెళ్లాలంటే చిన్నపిల్లలు, వృద్దులు బురదలో ఎక్కడ జారి పడుతామో అంటూ బిక్కుబిక్కు మంటూ భయంగా వెళ్లాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్క నీరు అందడం లేదని మున్సిపాలిటి వాసులు, వివిధ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే సంబందిత అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబందిత జిల్లా అధికారులు చొరవ తీసుకొని పైప్ లీకేజి మరామత్తులు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# భువనగిరిలో కేసీఆర్‌కు ఘన స్వాగతం

భువనగిరి రూరల్, ప్రభాతవార్త:

ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎండిన పంట పొలాలను పరిశీలించేందుకు బయలుదేరిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి, పూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిలు స్థానిక జగదేకపూర్ చౌరస్తా వద్ద ఘన స్వాగతం పలికారు. ఆదివారం కేసీఆర్ ఫామ్ హౌస్ నుండి బయలుదేరి తుర్కపల్లి మండలం మీదుగా భువనగిరికి చేరుకున్న సందర్భంగా కేసీఆర్ నాయకులకు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, బీఆర్ఎసన మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్, పట్టన అధ్యక్షుడు కిరణన కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శాఖాహార ర్యాలీ

కొత్తగూడెం, మార్చి 31 - ప్రభాతవార్త:

గురూజీ పత్రీకి శిష్యబృందం ఆధ్వర్యంలో శాఖాహార ధ్యాన ర్యాలీని ఆదివారం కొత్తగూడెంలో నిర్వహించారు. పత్రీజి ఆశయ సాధన కోసం ధ్యాన జగత్తు, శాఖాహార జగత్తు ప్రపంచ శాంతి కోసం ప్రతీ ఒక్కరూ కలిసి రావాలని వారు కోరారు. కొత్తగూడెం పిరమిడ్ ఆధ్వర్యంలో జరిగిన రానయలీ లక్ష్మీదేవిపల్లి ఎస్‌బీఐ నుంచి ఎంజీరోడ్ మీదుగా సూపర్‌బజార్ నుంచి భజనమందిర్‌లోని పద్మశాలి ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది. ప్రతీ ఒక్కరరూ ధ్యానం చేయాలని, శాఖాహారాన్ని భుజించాలని, అనారోగ్యం రాకుండా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయభాస్కర్‌రెడ్డి, ఆకుల శ్రీనివాస్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కొత్తగూడెం, మార్చి 31 - ప్రభాతవార్త:

సుజాతనగర్ 11కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ తెలిపారు. ఉదయం 7.30 గంటల నుంచి మద్యాహ్నాం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఘనంగా క్రీస్తు పునరుత్థాన పండుగ



జూలూరుపాడు, మార్చి 31 - ప్రభాతవార్త:

మండలంలోని స్థానిక చర్చిల్లో క్రీస్తు పునరుత్థాన పండుగను ఘనంగా నిర్వహించారు. శనివారం అర్ధరాత్రి నుంచి ఉదయం వరకు ఘనంగా చరఇనచలలో సంఘ కాపరులు ప్రార్థనలు నిర్వహించారు. ఫిబ్రవరి 13 బుధవారం నుంచి 40 రోజుల పాటు ఉపవాసాలు ఉంటూ ప్రార్థన చేస్తూ ఈస్టర్ రోజున ముగింపు ప్రార్థన చేసి దీక్షలు ముగించారు. సంఘ కాపరులు మాట్లాడుతూ... క్రీస్తు చెప్పిన మార్గంలో ప్రజలంతా ప్రయాణం చేయాలని ఇతరులకు సహాయం చేయాలని కోరారు. స్థానిక ఆలస్యేం చర్చలు ప్రత్యేక గురువులు అమృతరావు అతిథిగా వచ్చి ప్రార్థన నిర్వహించారు. జాగరణ ప్రార్థనలో స్థానిక గురువు బందనాథం శౌరి, కన్యస్త్రీలు సంఘ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అఫ్జల్ తండ్రి మృతికి తూము చౌదరి సంతాపం



లక్ష్మీదేవిపల్లి, మార్చి 31 - ప్రభాతవార్త:

రిపోర్టర్ అఫ్జల్ పటాన్ తండ్రి మెహతాజ్ ఖాన్ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తూము చౌదరి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. ఆయన వెంట పూనెం శ్రీనివాస్, బదావత్ అనూష తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు







పాల్వంచ అర్బన్, ప్రభాతవార్త: మండలంలోని జగన్నాథపురం - కేశవాపురం గ్రామంలో ఉన్న పెద్దమ్మతల్లి అమ్మవారిని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. జిల్లాతో పాటు నలుమూలల ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించి అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరెలు, కనుమలు సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈవో సుదర్శన్ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు చేశారు.

## యాదాద్రి నరసింహస్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు













యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయానికి పోటెత్తిన భక్తులు రాష్ట్ర నలుమూలల నుంచి ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. స్వామివారి నిత్య కళ్యాణంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణ కట్ట సత్యనారాయణ స్వామి వ్రత మండపం స్వామివారి క్యూలైన్‌లలో భక్తులు కిక్కిరిసిపోయారు. కొండపైన ఆలయ ప్రాంతం మొత్తం భక్తులతో నిండిపోయింది. ఈ సందర్భంగా స్వామివారి సర్వదర్శనానికి సుమారు మూడు గంటల సమయం పడుతుండగా ప్రత్యేక దర్శనానికి ఒక గంట సమయం పడుతున్నట్టుగా భక్తులు తెలిపారు. స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా యాదాద్రి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## వాహన తనిఖీల్లో..రూ.1.55లక్షల నగదు పట్టివేత

మిర్యాలగూడ, మార్చి 31 ప్రభాతవార్త

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మిర్యాలగూడ టూటౌన్ పరిధిలోని హనుమాన్‌పేట ఫ్లైఓవర్ వద్ద అదివారం వాహన తనిఖీల్లో ఓ వ్యక్తి నుంచి రూ.1.55లక్షల నగదు పట్టుబడినట్లు టూటౌన్ సిఐ నాగార్జున తెలిపారు. ఎస్ఐ కృష్ణయ్య సమక్షంలో సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి అదారాలు లేనందున సీజ్ చేసి ట్రెజరీకి పంపించడం జరిగిందన్నారు. వారి వెంట ఎఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.



## వీధి కుక్కల దాడిలో జింకలు మరణించడం బాధాకరం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్ర సమీపంలో ఆంజనేయ అభయ అరణ్యం జింకల పార్కు గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కోట్లు ఖర్చు పెట్టి నిర్మించిన పార్క్‌లో వీధి కుక్కల దాడిలో జింకలు మరణించడం బాధాకరమని భారతీయ జనతా పార్టీ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రే ప్రవీణ్ అన్నారు. ప్రభుత్వ అధికారులపై కటిన చర్యలు తీసుకోవాలని, మళ్ళీ ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి యాదవ్, ఉపాధ్యక్షులు బందరపు మల్లేష్ గౌడ్, చిత్తార్ల కృష్ణ గౌడ్, దొమ్మట ప్రభాకర్, కర్రే శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## ఆర్అండ్‌బీ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



ములకలపల్లి, మార్చి 31 ప్రభాతవార్త :

ములకలపల్లి మండల కేంద్రంలో ఆర్అండ్‌బీ స్థలాల్లో భవనాలు నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలని, దీనికి మద్ధతించే వారి వైఖరిని ఖండించాలని సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా నాయకులు నూపా భాస్కర్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి నరాటి రమేష్‌లు ప్రజాస్వామిక వాదులను కోరారు. ములకలపల్లిలో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆర్అండ్‌బీ స్థలాన్ని కబ్జా చేసిన వారిని సమర్ధిస్తూ అభివృద్ధికి పాటుపడాలని కోరిన కమ్యూనిస్టు నాయకుల మాటలను వక్రీకరిస్తూ అభివృద్ధికి ఆటంకంగా మారిన రాజకీయ మేధావులారా ఈ విషయాన్ని మీ విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలిపారు. అధికారం ఎవడి సొత్తు కాదు..శాశ్వతంకాదు ఏదిమంచో..ఏది చెడో కాలం సమాధానం చెబుతుందన్నారు. ములకలపల్లి రోడ్డును ఆక్రమించిన 8 మంది స్వార్ధ ప్రయోజనం కోసం 35వేల మందికి మేలు జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకుంటున్న రాజకీయ మేధావుల విజ్ఞతకు వదిలేస్తున్నట్లు తెలిపారు. ఆర్అండ్‌బీ చట్టంను అమలుచేయాలని, లేకపోతే మా పోరాటం ఆగదన్నారు. ఈ సమావేశంలో మాస్‌లైన్ జిల్లా నాయకులు కల్లూరు కిషోర్, సీపీఎం మండల నాయకులు పూకంటి రవికుమార్, వామపక్ష నాయకులు అనుముల సాయి, నిమ్మల మధు, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో యువతలో దాగి ఉన్న శక్తి సామర్థ్యాలు బయటకు వస్తాయి



పాల్వంచ అర్బన్, మార్చి 31 - ప్రభాతవార్త:

క్రీడలు నిర్వహించడం వల్ల యువతలో దాగి ఉన్న శక్తి సామర్థ్యాలు బయటకు వస్తాయని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పాల్వంచ మండలంలోని నారాయణరావుపేట గ్రామంలో గ్రీన్ సిటీ యూత్ క్రికెట్ కప్ 2024 ప్రీమియర్ లీగల్ నిర్వహిస్తున్న సందర్భంగా కొత్తగూడెం, టేకులపల్లి, బూర్గంపాడు మండలాల క్రీడాకారులు హాజరయ్యారు. మొదటి బహుమతి రూ.35 వేలు, ద్వితీయ బహుమతి రూ.25 వేలు, తృతీయ బహుమతి రూ.15 వేలు ఇవ్వనున్నారు. మొదటి రోజు క్రికెట్ క్రీడా పోటీలను డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా నిర్వాహకులు యర్రపోతు సంతోష్‌కుమార్, అఖిల్, కే.వంశీ, రత్నాకర్, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న గౌడ్, మెంటం రాము, చౌగాని పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# నిప్పుల్లా నిత్యావసరాలు!




**పైపైకి ఎగబాకుతున్న బియ్యం,పప్పులు..**

**ప్రతినెల అదనపు మోతతో సామాన్య కుటుంబాల విలవిల**

**ధరలు మరింత పెరిగే అవకాశం**

**కరకగూడెం,ప్రభాతవార్తః** రోజురోజుకు నిత్యావసరాల ధరలు పెరిగి పోతుండడంతో సామాన్యులకు ఏం చేయాలో అర్థం కావడంలేదు.పేద మద్యతరగతి ప్రజల సంపాదన అంతంత మాత్రమే ఉండడంతో ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులు నెలకుంటున్నాయి.వారి పరిస్థితి ఏం కొనేటట్టు లేదు,ఏం తినేటట్టు అనే చందంగా మారింది.మద్యతరగతి ప్రజల జీవితాలు రెక్కలు ముక్కలు చేసుకొని కుటుంబానికి మూడు పూటలా భోజనం పెట్టే పరిస్థితులు కనిపించడం లేదు.పాల నుంచి వంటగ్యాస్ వరకు,పన్నులతో పాటు,వైద్య ఖర్చులు భారీగా పెరిగి పోవడంతో సామాన్య మద్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు.పెరిగి ఖర్చులకు అనుకూలంగా ఆదాయాలు లేక పోవడంతో నెలనెలా భారం పెరుగుతూనే ఉంది. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతుండడంతో హడలిపోతున్నారు. ఏడాది క్రితంతో పోలిస్తే వంటింటి సరుకుల ధరలు గణనీయంగా పెరిగాయి.దీంతో నెలవారీ బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం పడుతోంది.

**సన్నబియ్యానికి రెక్కలు..**

సన్నబియ్యం ధరలకు రెక్కలొచ్చాయి.ఏడాది వ్యవధిలోనే కొత్త బియ్యం క్వింటాకు రూ.6800,పాత బియ్యం క్వింటాకు రూ.7000 చొప్పున పెరిగింది.మండలంలో సుమారు 20వేల జనాబా ఉండగా నెలకు సగటున 70 శాతం కుటుంబాలు సన్న రకం బియ్యాన్ని వినియోగిస్తున్నాయి.అంటే దీన్ని బట్టి ఎంత సన్నబియ్యం వాడుతున్నారో అర్థం చేసుకోవచ్చు.కానీ పెరిగిన ధరలతో బియ్యం కొనాలంటేనే జనం జంకుతున్నారు.ఇప్పుడే మేలైన సన్నాలు కొత్తబియ్యం ధర క్వింటా రూ.6800 పలికితే ఇంకో నెల గడిస్తే మరింత పెరిగే అవకాశాలు లేక పోలేదు.అకాల వర్షాలతో పంట నష్టం, రైతులు దొడ్డురకం వరిసాగుకే ప్రాధాన్యమిస్తుండటం వంటి అంశాలు బియ్యం ధరల పెరుగుదలకు కారణాలుగా కనిపిస్తున్నాయి..

**అల్లం వెల్లుల్లి అంతే..**

బహిరంగ మార్కెట్‌లో అల్లం వెల్లుల్లి ధరలు గతేడాది జనవరిలో కిలో రూ.60 పలికితే మేలో కిలో రూ.200,రూ.240 జూలైలో 320 పెరుగుతూ వచ్చింది.ఇప్పుడు తగ్గినట్లు అనిపించినా సామాన్యులకు అందనంతగా కిలో ధర రూ.200 పలుకుతోంది.ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాకు అల్లం దిగుబడి లేక పోవండంతో పాటు రవాణా ఖర్చులు ఎక్కువ కావడం ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు.

**కొండెక్కిన కోడి ధరలు..**

జిల్లా వ్యాప్తంగా గత సంవత్సరం కేజీ చికెన్ ధర రూ.200 నుంచి రూ.250 లోపు ఉండగా..ఈ సారి రూ.290 నుంచి రూ.300కు చేరడం గమనార్హం.కేజీ చికెన్ ధర రూ.290 ఉంటే స్కిన్‌లెస్ రూ.300 చొప్పున విక్రయాలు సాగుతున్నాయి.అయితే నాటు కోడి చికెన్ ధర గతంలో మాదిరిగా రూ.500 నుంచి రూ.700 చొప్పున లభిస్తుంది.గతంలో కేజీ రూ.700 ఉంటే ఇప్పుడు రూ.900కు చేరింది..

**కోడిగుడ్డు ధర పైపైకి..**

కోడిగుడ్ల ధరలు ఒక్కసారిగా పెరిగాయి.డజను గుడ్ల ధర రూ.86కి పెరగగా ఒకదాని ధర రూ.7.50 అయింది. మొన్నటి వరకు డజను గుడ్ల రూ.65 నుంచి రూ.70 ఉండగా..ఒకటి రూ.6కి వచ్చేది,కానీ నెల రోజుల్లోనే ఏకంగా డజను గుడ్ల ధర రూ.80కి పెరిగింది.వినియోగంతో పాటు కోళ్లదానా దరలు పెరగడం వల్లే గుడ్ల ధరలు పెరుగుదలకు కారణమని ఫౌల్ట్రీ యజమానులు చెబుతున్నారు.

**మధ్యతరగతి కుటంబం నెల వారి ఖర్చులు**

| | |
|---|---|
| 1.బియ్యం 25 కేజీలు | -రూ.1700 |
| 2. గ్యాస్ | -రూ.1000 |
| 3. కూరగాయలు | -రూ.600 |
| 4.సరుకులు నెలకు | -రూ.5000 |
| 5.చికెన్ (4 సార్లు) | -రూ.1120 |
| 6.పాలు (1 లీటర్) | -రూ.1800 |
| 7.రీఛార్జ్ (2 ఫోన్స్) | -రూ.500 |
| 8.మందులు సగటున | -రూ.2000 |
| 9.పెట్రోల్ | -రూ.2000 |
| 10.కరెంట్ బిల్ | -రూ.1000 |
| | -రూ.16720 |
| అద్దె ఇల్లు అయితే | -రూ.6000 |
| మొత్తంగా | -రూ.22720 |

కొన్నిటి ధరలు ఇలా.(రూ..)

**నిత్యావసరాల ధరలు. 2023 - ప్రస్తుతం**

| | | |
|---|---|---|
| బియ్యం (పాతవి) | 5600 - | 7000 |
| బియ్యం (కొత్తవి ) | 3300 - | 6800 |
| కంది పప్పు | 110 - | 200 |
| పెసర పప్పు | 90 - | 128 |
| శనిగ పప్పు | 70 - | 89 |
| మినప పప్పు | 140 - | 200 |
| చింతపండు | 120 - | 160 |
| అల్లం | 60 - | 200 |
| వెల్లుల్లి | 70 - | 200 |
| మంచి నూనె(1కేజీ) | 95 - | 120 |

## అన్నదాతలను కంటతడిపెట్టిస్తున్న ఎర్ర బంగారం



**చంద్రుగొండ, ప్రభాతవార్త:** మండలంలోని అన్నదాతల దయనీయ స్థితి ఏటేటా దిగజారి, ఎప్పుడో 50 ఏళ్ల క్రితం రైతులు పండించిన పంటలు ఇండ్ల వద్దకు తీసుకొచ్చి వాటిని అమ్మేందుకు సిద్ధం చేసే వాళ్లు... ఉదాహరణకు అప్పట్లో జొన్న, సజ్జ లాంటి పంటలను చేనులో పండించిన తర్వాత వాటిని కోసి ఇంటికి తరలించి ఆడవారితో పాటు మగవారితో కంకులు కోసి ఆరబెట్టి కర్రలో కొట్టి జొన్నలను సజ్జలను బస్తాలకు ఎత్తేవారమంటూ మన పెద్దలు చెప్పుకొస్తున్నారు. ప్రస్తుత కాలంలో అది ఈ సంవత్సరం గాను, చంద్రుగొండ మండలంలో రెండు దఫాలుగా వేసిన మిర్చి పంటలు సరిగా లేకపోవడం, ఉన్న మరికొన్ని తోటలు కాస్తో కూస్తో కాసిన మిరప కాయలను కోసేందుకు కూలీలు గిట్టుబాటు లేకనో కానీ వాటిని సైతం చేనులో కోసేందుకు కూలీలు నిరాకరించడంతో చేసేదేమీ లేక కొందరు రైతులు చేలోనే నిలువునా వదిలేస్తే మరికొందరు ఉన్న మిరపకాయలు కోయించి కూలీలకు ఇచ్చే వారు. ఇదిలా ఉండగా చంద్రుగొండ మండలం గానుగపాడు గ్రామానికి చెందిన పనితి రవి అనే రైతుకు ఓ ఆలోచన తగ్గింది. తను సాగు చేసిన ఎకరం మిర్చి తోట సరిగా లేకపోవడంతో దానిని వదిలేయలేక తన కుటుంబ సభ్యులతో కలిసి ఎకరం మిర్చి తోటను కొడవల్లతో కోసి ట్రాక్టర్‌పై తన ఇంటి వద్దకు తరలించి ఇండ్లలోనే ఉన్న చిన్న పెద్ద అని తేడా లేకుండా కూలిగాను మిరపకాయలు కోస్తున్న కూలీలను అటుగా వెళ్లిన ప్రభాతవార్త పలకరించగా వయస్సు పైబడిన కూలీలు మాటలు ఈ విధంగా ఉన్నాయి. ఎప్పుడు మా పెళ్లైన కొత్తలో జొన్న, సజ్జ లాంటి పంటలు కంకులను కోసే వాళ్లం. అదే తరహాలో మిరపకాయలు సైతం ఇప్పుడు ఇండ్ల వద్ద కోస్తున్నాము. దీన్ని అంతటికి కారణం ఈ ఏడాది రైతులు ఎన్నడూ లేని విధంగా తీవ్రంగా నష్టపోవడంతో రైతు కంట్లో కన్నీళ్లతో పాటు కారం నిండి ఏడిపిస్తున్న ఎర్రబంగారం వచ్చే సంవత్సరమైనా రైతులకు ఎక్కువ దిగుబడి వచ్చి కూలీలకు చేతినిండా పని దొరికి అన్నదాత ముఖంలో ఆనందం నింపాలని ఆ దేవుని వేడుకుంటున్నామని కూలీలు కోరుతున్నారు.

**- చేనులో కోయాల్సిన తోటలు ఇండ్ల వద్ద కోస్తున్న కూలీలు**

**- అన్నదాతలను ఏడిపిస్తున్న ఎర్ర బంగారం**

**- దివాలా తీసిన అన్నదాతలు**



**- చేనుని వదులుకోలేక: రైతు రవి**

ఈ ఏడాది మా గ్రామంలోనే కాకుండా మండలంతో పాటు జిల్లాలోని మిర్చి తోటలు సరైన దిగుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోయారు. అందులో నేను ఒకరిని. నాకున్న ఎకరంలో మిర్చి సాగు చేయగా వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో రెండు దఫాలుగా మిర్చి వేయగా ఆ మధ్యలో కురిసిన తుఫాన్‌కి ఉన్న చెట్లకు మిరపకాయలు తక్కువగా ఉండటంతో కూలీలు వాటిని కోసేందుకు నికరించడంతో ఉన్న కాయలను వదులుకోలేక ఇలా చేశాం. ఇంటి వద్దనే కోసే విధంగా మిర్చి చెట్లను ఇంటి వద్దకు తీసుకొచ్చి కోయిస్తున్నాం.

# పర్ణశాలలో భక్తులకు తప్పని ఇక్కట్లు!



**రామయ్య ... భక్తుల మొర వినవయ్యా ...**

**పుణ్యస్నానాలకూ ఇబ్బందులు**

**సీతమ్మసాగర్ పనులు నిలిచిపోవడంతో ..**

**గోదావరి నది ఒడ్డు ప్రాంతం అస్తవ్యస్తం**

**సీతమ్మనారచీరల ప్రదేశం వద్ద భక్తులకు సౌకర్యాలు కరువు**

**పుష్కరఘాట్‌ల వద్ద కంపుకొడుతున్న డ్రెస్సింగ్ రూంలు**

**డ్రెస్సింగ్ రూముల వద్ద తలుపులు విరిగి భక్తుల అగచాట్లు**

**నారచీరల ప్రదేశంలో ఇరుకుగా వాహన పార్కింగ్**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి అనుబంధ ఆలయంగా ఉన్న దుమ్ముగూడెం మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆనాడు తండ్రికు ఇచ్చిన మాటకు కట్టుబడి సీతాలక్ష్మణ సమేతంగా శ్రీరాముడు వనవాసానికి బయలుదేరాడు. వనవాసం 10 సంవత్సరాలు పూర్తి అయిన తరువాత చివరి నాలుగు సంవత్సరాలు తాము నివాసం ఏర్పరుచుకుని వనవాసం చేయుటకు సరైన ప్రదేశంను తెలుపాల్సిందిగా శ్రీరాముడు అగస్యమునిని ప్రాధేయపడతాడు. అప్పుడు అగస్యముని గౌతమీనది తీరాన ఉత్తరం వైపు ప్రయాణిస్తూ ఐదు మర్రి చెట్లు కలిసి ఉండే ప్రదేశం మీకు వనవాసానికి అనువైన ప్రదేశమని అగస్యముని శ్రీరామచంద్రుల వారికి సూచిస్తాడు. ఆగస్యముని సూచనల మేరకు శ్రీరాముడు సీతాలక్ష్మణ సమేతుడై గౌతమీ నది తీరానికి ఉత్తరం వైపు వెళ్తుండగా ఐదు మర్రిచెట్లు ఉండే ప్రాంతం గుర్తించగా ఆ ప్రదేశంలో నివాసం ఉండడానికి కుటీరాన్ని ఏర్పరుచుకుని వనవాసం చివరి మూడు సంవత్సరాలు గడిపే ప్రాంతమే నేడు పంచవటి పర్ణశాలగా పిలవబడుతుంది. పురాణాల్లో తెలిపే విదంగా పర్ణశాలలోని ఎన్నో ఆనవాళ్లు బ.ొకొ్తలకొం దర్శనమిస్తుంటాయి. అట్టి ప్రసిద్ధిగాంచిన పర్ణశాలకు భారతదేశం నలుమూలల నుంచి భద్రాచలం పుణ్యక్షేత్రం వచ్చి 35 కిలోమీటర్ల దూరంలో పంచవటి పర్ణశాలకు నిత్యం వేలాదిమంది యాత్రికులు పర్ణశాల క్షేత్రానికి వెళ్ళి స్వామి వారిని దర్శించుకుని అక్కడ పురాణంలోని చరిత్ర ఆనవాళ్ళు గల ప్రదేశాలను తిలకించి ఆహ్లాదం చెందుతారు. అట్టి పర్ణశాలలో భక్తులకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. పర్ణశాల దేవాలయం పక్కనే ఉన్న గౌతమీ నది తీరంలో గతంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు పుష్కరఘాట్‌ల వద్ద అనువైన ప్రదేశం ఉండేది. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాల క్రితం దుమ్ముగూడెం వద్ద గోదావరి నదిపై సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణ పనులను చేపట్టింది. గోదావరినపై నిర్మించే ఆ ప్రాజెక్టు వలన సుమారు 37 టీఎంసీల నీరు నిల్వ ఉండి బ్యాక్ వాటర్ పర్ణశాలను ముంచెత్తే ప్రమాదం ఉందని, పర్ణశాల నది ఒడ్డున పర్ణశాల క్షేత్రం నీటిలో మునగకుండా కాంక్రేట్‌వాల్ నిర్మాణానికి పనులు చేపట్టారు. అట్టి పనుల నిర్మాణానికి భక్తులు స్నానమాచరించే ప్రదేశంలో పెద్ద పెద్ద గోతులు తీసి గోదావరిలో బాంబ్ బ్లాస్టింగ్‌లు నిర్వహించి బాస్టింగ్ ద్వారా ఏర్పడ్డ రాళ్ళను నది ఒడ్డున వేయడంతో భక్తులకు పుణ్యస్నానాలు ఆచరించేందుకు వీలు కలగడం లేదు. దీంతో పుణ్యస్నానాలు ఆచరించేందుకు వెళ్ళిన భక్తులకు సీతమ్మసాగర్ పనులతో లోతుగా తీసిన కాలువలో దిగలేక అసంతృప్తితో వెనుతిరుగుతున్నారు. ప్రతి ఏటా వచ్చే ముక్కోటి ఏకాదశి శ్రీరామనవమి సందర్భంగా భక్తులు స్నానమాచరించేందుకు తాత్కాలికంగా ఒక ప్రదేశాన్ని గుర్తించి ఆ పర్వదినాలు ముగిసే రెండు, మూడు రోజుల్లో మాత్రమే నదిలో కంచెను ఏర్పాటు చేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. దీంతో మిగతా రోజుల్లో పుణ్యస్నానాలు ఆచరించేందుకు భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గోదావరిలోని లోతును అంచనా వేయలేక నది ఒడ్డున గల మోకాళ్ళ లోతులో పుణ్యస్నానాలు ఆచరించి మమ అని ఆ తంతును పూర్తి చేస్తున్నారు.







**-స్నానాల ఘట్టాల డ్రస్సింగ్ రూంలు హస్తవ్యస్తం**

భక్తులు స్నానమాచరించిన తరువాత ముఖ్యంగా మహిళా భక్తులు తమ దుస్తులను మార్చుకునేందుకు పుష్కరఘాట్‌ల వద్ద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రేకుల షెడ్డుతో తాత్కాలిక డ్రస్సింగ్ రూంలను నిర్మించారు. అదినూ ఒకే ప్రదేశంలో గదులను నిర్మించడంతో ఆ తాత్కాలిక డ్రస్సింగ్ రూంలు భక్తులకు సరిపోవడం లేదు. డ్రస్సింగ్ రూంల వద్ద ఆలన పాలన లేక డ్రస్సులు మార్చుకునే గదుల వద్ద కొంతమంది మూత్ర విసర్జన, చేయడంతో డ్రస్సింగ్ రూంలు కంపుకొడుతున్నాయి. దాని ఆలనా పాలనా చూసుకునే నాథుడే కరువయ్యాడు. డ్రస్సింగ్ రూంల వద్ద నిర్మించిన రేకు తలుపులు ఎక్కడిక్కడ ఊడిపోయాయి. దీంతో మహిళా భక్తులు తమ దుస్తులను పుణ్యస్నానాలు ఆచరించిన తరువాత తమ దుస్తులను మార్చుకునేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అలాగే సీతమ్మ సాగర్ పనుల వల్ల ఏర్పడ్డ రాళ్ళు పాదాలకు గుచ్చుకుని నడవలేని పరిస్థితులో ఆ ప్రాంతం ఉంది.

**-నారచీరల ప్రదేశంలో సౌకర్యాలు కరువు**

నిత్యం అనేక మంది భక్తులు పర్ణశాలలోని దేవాలయం సమీపంలో ఉన్న సీతవాగు వద్ద ఉన్న నారచీరల ప్రదేశం శ్రీరాముని రాతి సింహాసనం, వామనగుంటలు, సీతవాగులోని పసుపు, కుంకుమ రాళ్ళను సూర్పనక్క చెట్టును సందర్శించేందుకు వెళ్తుంటారు. కానీ ఆ ప్రాంతంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి దేవస్థానం వారు గైడ్ పాటను నిర్వహించి లక్షల రూపాయలు దేవాలయానికి ఆదాయాన్ని సమకూరుస్తున్నారు. కానీ ఆ ప్రాంతానికి వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారు. ఆ ప్రాంతానికి వెళ్ళే రహదారి ఇరుకుమయంగా ఉండడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఆ ప్రదేశంలో వాహన పార్కింగ్ చేయుటకు కూడా స్థలం చిన్నగా ఉండడంతో వాహన పార్కింగ్ సమస్యలు తలెత్తుతున్నాయి. శని, ఆదివారాల్లో భక్తుల రద్దీ అదికంగా ఉండడంతో నారచీరల ప్రదేశంలో వాహన పార్కింగ్ చేయుటకు భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పక్కనే ఉన్న ప్రైవేటు స్థలాన్ని కొనుగోలు చేసి పార్కింగ్ ప్రదేశాన్ని పెంచాలని భక్తులు కోరుకుంటున్నారు. ఆ ప్రాంతంలోనే ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు శుభ్రం చేసే నాదుడే కరువయ్యాడు. భక్తులకు ఆ ప్రాంతం వద్ద త్రాగునీటి, మరుగుదొడ్ల సౌకర్యాన్ని కూడా దేవస్థానం కల్పించాలని కోరుకుంటున్నారు.

**-కుటీర ప్రదేశాన్ని మెరుగు పరచాలి**

పర్ణశాలలో ఆనాడు సీతారాములు వనవాసం చేయుటకు పంచవటి కుటీరాన్ని ఏర్పాటు చేసుకుని వనవాసాన్ని కొనసాగించారనే పురాణ ఇతివృత్తాన్ని భక్తులకు కళ్ళకు కట్టేలా దృశ్యాలు కల్పించేందుకు పర్ణశాల దేవాలయం పక్కనే పంచవటి కుటీరం, సీతారామలక్ష్మణుల విగ్రహాలు, సీతమ్మవారి పాదాలు, రాముల వారి పాదాలు, రావణాసురుడు సీతమ్మవారిని అపహరించే దృశ్యాలు, రావణాసురుడు మారు వేషంలో భిక్షాటనకు వచ్చే దృశ్యాలు ఆ కుటీరం వద్ద భక్తులకు ఆకర్షిస్తుంటాయి. కానీ ఆ కుటీర పరిశ్రమ వద్ద ఫ్లోరింగ్ సరిగ్గా లేక పెచ్చులు ఊడుతున్నాయి. ప్రతి ఏటా చిన్న చిన్న రిపేర్లు చేసినా నాసిరకం పనులతో మరలా శ్రీరామనవమి తిరిగి వచ్చే లోపు మరలా రిపేర్లకు నోచుకుంటున్నాయి. ఇటీవల దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కమీషనర్ శైలజ అయ్యర్ పర్ణశాల పర్యటనకు వచ్చినప్పుడు జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల పంచవటి కుటీర ప్రదేశంలోని ఫ్లోరింగ్‌ను చూసి అసహనాన్ని వ్యక్తం చేసింది. పంచవటి కుటీరం ప్రక్కనే దేవాలయ డ్రైనేజీ ఉండడంతో కూడా భక్తులు ఇబ్బందులు వ్యక్త పరుస్తున్నారు.

**-దుమ్మి, ధూళీలతో భక్తుల విశ్రాంతి షెడ్డు**

పర్ణశాలకు వచ్చే భక్తుల సౌకర్యార్ధం దేవస్థానం వారు భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు రేకుల షెడ్డును నిర్మించారు. అట్టి విశ్రాంతి షెడ్డులో భక్తులు సేదతీర్చుకునేందుకు కూర్చునే ఉన్న ఫ్లోరింగ్ దుమ్మి, ధూళీ చెత్తాచెదారంతో నిండిపోయి ఉంది. ఆ షెడ్డును శుభ్రం చేసే నాథుడే లేడు. దీంతో పర్ణశాలకు వచ్చే యాత్రికులు సేద తీర్చుకునేందు నిలువు నీడ లేక ఉన్న షెడ్డు కూడా అపరిశుభ్రంగా ఉండడంతో అసహనం వ్యక్త పరుస్తున్నారు. భక్తులు సేద తీర్చుకునేందుకు నిర్మించిన ఒక షెడ్డు కూడా శుభ్రపరచడానికి ఆలయ సిబ్బందికి తీరిక లేదా అని ప్రశ్నిస్తున్నారు.

**తాగునీటి సౌకర్యాన్ని పెంచాలి**

నిత్యం వేలాదిమంది భక్తులు పర్ణశాల పుణ్యక్షేత్రానికి రావడంతో అక్కడ మంచినీటి సౌకర్యం అంతంత మాత్రంగానే ఉంది. దేవాలయంలోని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ఒక్కటే భక్తుల దాహార్తిని తీరుస్తుంది. దేవాలయం వెలుపల కొన్ని ప్రదేశాల్లో, సీతమ్మవారి నారచీరల ప్రదేశం, బస్టాండ్ ప్రాంతాలలో భక్తుల సౌకర్యం కోసం మరిన్ని త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని భక్తులు కోరుకుంటున్నారు. ఇదే ఆసరాగా చేసుకుని పర్ణశాలలోని త్రాగునీటి వ్యాపారం జోరుగా సాగుతుంది.

**-టూరిస్టు ప్రాంతంగా అభివృద్ధి చేయాలి**

భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం డివిజన్‌లో నిత్యం అనేక మంది భక్తులు యాత్రికులు వస్తున్న దుమ్ముగూడెం మండలం పర్ణశాల పుణ్యక్షేత్రాన్ని టూరిస్టు ప్రాంతంగా గుర్తించి అభివృద్ధి చేయాలని అనేకమంది కోరుతున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కేంద్రమంత్రిగా పనిచేసిన రేణుకాచౌదరి పాలేరు నుంచి పర్ణశాల వరకు పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ఉమ్మడి జిల్లా ప్రజలకు హామీ ఇచ్చారు. కానీ ఆ మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి. నేడు రాష్ట్రంలో మరలా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో పర్ణశాలను పర్యాటక కేంద్రంగా గుర్తించి నిధులు విడుదల చేయాలని, పర్ణశాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం కాటేజీ నిర్మాణాలు, విశ్రాంతి గదులు నిర్మించి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుటకు పర్ణశాల ఎంతో అనువైన ప్రదేశం ఆహ్లాదం కలిగించే గోదావరి నది తీరం, పచ్చని చెట్లు, పురాణాల్లో తెలిపినట్లుగా అనేక ఆనవాళ్ళతో ఈ ప్రదేశం భక్తులకు ఆహ్లాదకరంగా ఉంటుంది. ఏది ఏమైనా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పుణ్యక్షేత్రానికి అనుబంధంగా ఉన్న పర్ణశాలపై ప్రజాప్రతినిధులు, అధికారులు సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారు. భారతదేశ నలుమూలల నుంచి నిత్యం అనేక మంది పంచవటి పర్ణశాలను దర్శించుకునేందుకు వస్తుంటే ఇక్కడకు వచ్చే భక్తులకు అంతంత మాత్రంగానే సౌకర్యాలు ఉండడంతో తమ మనోవేధనను ఎవరికి చెప్పుకోవాలో తెలియక రామయ్య మా మొర వినవయ్య అంటూ వెనుతిరుగుతున్నారు.




మణుగూరు, మణుగూరు క్రైం, పినపాక, అశ్వాపురం, కరకగూడెం

# ఉద్యోగ విరమణ పొందిన డిప్యూటీ రేంజ్ ఆఫీసర్‌కు ఘనసన్మానం

అశ్వాపురం,మార్చి31,(ప్రభాతవార్త). ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో వివిధ హోదాలలో 37సంవత్సరాలు సేవలు అందించి ప్రభుత్వ అధికారుల ప్రజల మన్ననలు పొంది ఆదివారం ఉద్యోగ విరమణ చేసిన డిప్యూటి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మొహమ్మద్ ఇస్మాయెల్‌ను సతీసమేతంగా అశ్వాపురం రేంజ్,మణుగూరు డివిజన్ ఫారెస్ట్ అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మణుగూరు ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ ఎండి మక్సూద్ మొహిద్దీన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో చెమటోడ్చి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో సుదీర్ఘకాలం సేవలు అందించి,వివాదరహితుడిగా అందరి మన్ననలు పొందిన ఇస్మాయెల్‌కు శుభాకాంక్షలు



తెలుపుతూ శేష జీవితాన్ని కుటుంబసభ్యులతో బంధువులతో కలిసి అన్యోన్యంగా గడపాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మణుగూరు అశ్వాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు ద్వాలియా రమేష్,ఫారెస్ట్ జూనియర్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి గోవింద్ గొందిగూడెం డీఆర్‌ఓ వీరబాబు సారపాక డీఆర్‌ఓ సుజాత అశ్వాపురం సెక్షన్ ఆఫీసర్లు శంకర్ నాగరాజు అశ్వాపురం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు లక్ష్మణ్,ఐరవెండి బీట్ ఆఫీసర్ రమేష్,చింతిర్యాల బీట్ ఆఫీసర్ అరుణ,ఎలకలగూడెం బీట్ ఆఫీసర్ వాణి, తుమ్మలచెరువు బీట్ ఆఫీసర్ రమేష్,సత్యనారాయణపురం బీట్ ఆఫీసర్ బాబూరావు,సారపాక బీట్ ఆఫీసర్ భీం చందర్‌నాయక్,మొండికుంట బీట్ ఆఫీసర్ సురేష్,కుర్నావల్లి కొత్తూరు బీట్ ఆఫీసర్ రాంబాబు పాల్గొన్నారు.

## డాక్టర్ తిరుపతిరావు సేవలు మరువలేనివి

మణుగూరు,మార్చి31,(ప్రభాతవార్త).



డాక్టర్ తిరుపతిరావు మరణించినా ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా వుంటారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు బొల్లోజు అయోధ్య అన్నారు.ఆదివారం సీపీఎం పార్టీ అధ్వర్యంలో మణుగూరులోని కిన్నెర కళ్యాణమండపంలో డాక్టర్ తిరుపతిరావు సంతాపసభను నెల్లూరి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయోధ్య మాట్లాడుతూ ఎన్నో యేండ్లుగా మణుగూరు పరిసర ప్రాంతాల ప్రజలకు డాక్టర్ తిరుపతిరావు విశిష్ట సేవలు అందించారని,ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులోవుంటూ,పేదప్రజల మనస్సు దోచుకున్నారని కొనియాడారు.మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి తాము ఎల్లప్పుడు అందుబాటులో వుంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి సీపీఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి లక్ష్మీనారాయణ సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్ మాజీ ఎంపీపీ ఎడారి రమేష్ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు గిరిజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందె కుటుంబరావు జక్కుల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ సర్వీస్ టీచర్స్‌కు ప్రత్యేక టెట్ నిర్వహించాలి

**-టీఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు**

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం పని చేస్తున్న ఉపాధ్యాయులకు సాధారణ టెట్ కాకుండా, ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు ప్రభుత్వాన్ని కోరారు. భద్రాచలం టీఎస్‌యుటీఎఫ్ ఆఫీస్‌లో ప్రాంతీయ కార్యాలయ కన్వీనర్ టీవీఎస్ ప్రసాద్ అధ్యక్షతన యుటీఎఫ్ సీనియర్ నాయకుడు అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బి.రాజు మాట్లాడుతూ.. అప్పారి వెంకటస్వామి సంఘానికి, ఉపాధ్యాయులకు చేసిన సేవలను గుర్తు చేశారు. యుటీఎఫ్ సభ్యులు అప్పారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. టెట్‌పై ఉపాధ్యాయుల్లో ఉన్న అనేక సందేహాలను ప్రభుత్వం నివృత్తి చేయాలని కోరారు. ఉపాధ్యాయ, ప్రమోషన్లు లేక అనేక స్కూల్‌లో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, దీనివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, దీన్ని నివారించుటకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో టీఎస్‌యుటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బి.మురళీమోహన్, సీనియర్ నాయకులు పి.లక్ష్మీనారాయణ, పూర్వ జిల్లా నాయకులు సిహెచ్.అనిల్‌కుమార్, ఏ.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్‌కుమార్, భద్రాచలం మండల అధ్యక్షుడు జే.శ్రీనివాస్, దుమ్ముగూడెం మండల ప్రధాన కార్యదర్శి సంఘం శ్రీనివాస్, బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు ఎం.సత్యనారాయణ, మూడు మండలాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదివాసీ భవన నిర్మాణం పూర్తిచేస్తాం

అశ్వాపురం,మార్చి31,(ప్రభాతవార్త).



మండలంలో ఆదివాసీ భవన నిర్మాణం పూర్తిచేస్తామని ఆదివాసీ జేఏసీ నాయకులు స్పష్టం చేశారు.ఆదివారం మండలకేంద్రంలో ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు కుంజా రామారావు అధ్యక్షతన నాయకులు సమావేశమై ఏప్రిల్ 6న జరిగే నూతన కమిటి ఎన్నికకు అధికసంఖ్యలో ఆదివాసీలు హాజరు కావాలని,పెసా కమిటీలను పటిష్టం చేయాలని,ప్రతిపల్లెలో ఆదివాసీ కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రకటించారు.ఈ సమావేశంలో మాజీ అధ్యక్షులు పొడియం అనిల్‌కుమార్,తుడుందెబ్బ జిల్లా నాయకులు తంగెళ్ళ భద్రయ్య ఆదివాసీ సీనియర్ నాయకులు బొడిక వెంకటేశ్వర్లు బట్టా సత్యనారాయణ పొడియం బాలరాజు మాజీ ఎమ్మెల్యే కుంజా బిక్షం తనయుడు కుంజా అనిల్ తోకల చంద్రశేఖర్ సప్కా నరేష్ కల్లూరి నర్సింహారావు కోరెం రామారావు తెల్లం శ్రీను ఇర్పా లక్ష్మణ్ పాల్గొన్నారు.

## బస్తర్‌లో సీఆర్‌పీఎఫ్ అంబులెన్స్ బోల్తా

**-11 మంది సైనికులకు గాయాలు**

చర్ల (ప్రభాతవార్త):

జగదల్పూర్ ఛత్తీస్‌ఘడ్‌లోని నక్సల్ ప్రభావిత బస్తర్‌లో సీఆర్‌పిఎఫ్ సిబ్బంది ప్రయాణిస్తున్న అంబులెన్స్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 11 మంది సైనికులు గాయపడ్డారు. కాగా అంబులెన్స్ డ్రైవర్ కూడా గాయపడ్డారు. వారందరినీ స్థానిక ఆసుపత్రిలో చేర్పారు. అక్కడ నుండి 7 మంది పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని, వారికి మెడికల్ కాలేజీ ఆసుపత్రికి రెఫర్ చేశారు. కొండగావ్‌కు వెళ్లే మార్గంలో రాటెంగా వద్ద ఈ సంఘటన జరిగిందని మీకు తెలియజేద్దాం. వాస్తవానికి 188 బెటాలియన్‌కు చెందిన సీఆర్‌పిఎఫ్ జవాన్లు పుష్పల్ క్యాంపు నుండి అంబులెన్స్‌లో బయలుదేరారు. అంబులెన్స్ కొండగావ్ వెళ్తుండగా అప్పుడే రాతెంగా చేరుకుంది. ఇక్కడ అంధుల మలుపు వద్ద అంబులెన్స్ అదుపు తప్పి బోల్తా పడింది.

## ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం,మార్చి31, (ప్రభాతవార్త):-

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తికి చేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు ప్రొఫెసర్ 6, అసోసియేట్ ప్రొఫెసర్ 13, అసిస్టెంట్ ప్రొఫెసర్ 6, సినియర్ రెసిడెంట్ 18 ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి ఖాళీలను ఇంటర్యూ పద్ధతిన ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో ఎంపిక చేయబడతాయని వారు తెలిపారు.సెలక్షన్ కమిటి ఆధ్వర్యంలో ఎంపిక జరుగుతుందని తెలిపారు.ఏప్రిల్ 3న ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఉదయం 10 గంటల నుండి వాక్ ఇన్ ఇంటర్యూలునిర్వహించనున్నట్లు తెలిపారు.ఇతర వివరాలు కళాశాల వెబ్‌సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ జిఎంసికెఎంఎం.గౌట్, జిల్లా వెబ్‌సైట్ హెచ్‌టిటిపిఎస్ ఖమ్మం.తెలంగాణ.గౌట్.ఇన్ నందు పొందుపర్చినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.దరఖాస్తుల పరిశీలన ఇంటర్యూ ద్వారా జిల్లా సెలక్షన్ కమిటీ నేతృత్వంలో ఎంపిక చేసి నియామకపు పత్రాలను అందజేయనున్నట్లు ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేసిన ఉపాధ్యాయులు

సారపాక, (ప్రభాతవార్త):



సారపాక మసీద్ రోడ్‌లో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయునిగా పనిచేసినటువంటి ఎం.సత్యనారాయణ పదవి విరమణ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అనిత మాట్లాడుతూ.. ఎంతోమంది విద్యార్థులకు అక్షరాభ్యాసం చేసి వారు భవిష్యత్తులో వేసే అడుగులకు పునాది వేసినటువంటి ఉపాధ్యాయులు సత్యనారాయణ వారు ఉపాధ్యాయుని వృత్తి చేపట్టినప్పటి నుండి ఎంతో మంది బాల బాలికలకు మంచి విద్యను అందిస్తూ సమాజం పట్ల అవగాహన కల్పిస్తూ మంచి అలవాటులను బోధిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు వారే బాట వేసుకునేలా వారికి విద్యను అందించి పిల్లల తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చి దిద్దుతున్న ఘనత ఎం.సత్యనారాయణకు చెల్లుతుంది. వారు ఇటీవల కాలంలో సారపాక ప్రాథమిక పాఠశాల ప్రైమరీ స్కూల్‌లో ప్రధాన ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ పాఠశాల ఉపాధ్యాయులకు ఎన్నో సూచనలు అందిస్తూ పిల్లలకు విద్యను బోధించే విధానాన్ని వారికి తెలియజేస్తూ విద్యార్థులకు శరీరక పౌష్టికపై అవగాహన కల్పిస్తూ ఆటపాటల్లో వారికి సహకరిస్తూ విద్యను అందించినటువంటి ఘనత ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ చెందుతుంది. ఈ తరుణంలో వారు ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా కొనసాగుతూ ఉద్యోగ విరమణ పొందడం బాధాకరం అయినప్పటికీ వారు ఈ ప్రాథమిక పాఠశాలకు చేసిన కృషి వారు బాపట్ల విద్యార్థుల పట్ల చూపిన ప్రేమానురాగాలను ఎప్పటికీ మరువమని, ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కొనియాడారు. అనంతరం పదవి విరమణ సందర్భంగా ఘనంగా వారిని ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు సన్మానం చేసి వారికి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు ఎం.సత్యనారాయణ మాట్లాడుతూ.. ఇంతకాలం ఎంతో ఆనందంగా పిల్లలతో గడిపానని, వారి అల్లర్లు వారి ఆటపాటలు నాకు ఎంతో సంతోషాన్ని కలిగించాయని, కొంతమంది విద్యార్థులు వారు చదువుల్లో చూపుతున్న శ్రద్ధ వారి పట్టుదల ఎంతో చూడముచ్చటగా అనిపిస్తూ ఉండేదని తెలియజేశారు. మరో జన్మంటూ ఉంటే ఉపాధ్యాయునిగానే జన్మించి ఇంకా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దాలని, మీ అందరితో కలిసి పనిచేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లుగా తెలియజేశారు.

## ఇంటి పన్ను వడ్డీ రాయితీ ముగింపు

కార్పొరేషన్, మార్చి31, (ప్రభాతవార్త):-

నగరంలో ఇంటిపన్ను వడ్డీపై రాయితీ ఆదివారం వరకు 30.80కోట్ల ఇంటి పన్నులను వసూలు చేయడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ తెలియజేశారు. ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో ఆదివారం ఒక్కరోజే 2.23కోట్ల ఇంటి పన్నులు వసూలు చేయడం జరిగిందన్నారు.ఈ రోజు కలెక్షన్‌లో ఖమ్మం నగరపాలక సంస్థనే ప్రథమంగా నిలిచిందన్నారు.ఈ కలెక్షన్స్‌కి సహకరించినటువంటి బిల్‌కలెక్టర్స్, అసిస్టెంట్ కమీషనర్‌కు, మున్సిపల్ సిబ్బందికి, స్పెషల్ ఆఫీసర్‌కి మున్సిపల్ కమీషనర్ కృతజ్ఞతలు తెలిపారు.

## రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మార్చి31,ప్రభాతవార్త



2నుండి 8వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు గుర్రాల లింగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట సంబందిత పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్‌ల నేతృత్వంలో మాలమహానాడు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టే రాజ్యాంగ రక్షణ యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీని ఆదరించాలి

మహబూబాబాద్,మార్చి31,ప్రభాతవార్త



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఐ(ఎం.ఎల్)పార్టీని ఆదరించాలని పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గౌని ఐలయ్య పిలుపునిచ్చారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ పార్టీ నుండి పార్లమెంట్ అభ్యర్థిగా మోకాళ్ల మురళీకృష్ణ ఉన్నారని అతన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలో మోడీ సర్కార్ రాజ్యాంగ సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకొని ప్రతిపక్ష రాజకీయ పార్టీలను, ప్రత్యర్థులను, ఇతర ప్రజాసంఘాలను, కవులను, కళాకారులను మేధావులను నిర్భందానికి గురిచేస్తున్నారన్నారు. దేశ ప్రజలు కష్టాల్లో ఉంటే మోడీ సర్కార్ మెజారిటి ప్రజలను మతోన్మాదంతో రెచ్చగొడుతూ మరోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు జడ సత్యనారాయణ, శివ్వారపు శ్రీధర్, ఇడంపాక శ్రీశైలం, అవునూరి మధు, బండారి ఐలయ్య, మండల వెంకన్న, హెచ్.లింగన్న, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## యువతి,యువకులు ఆర్థికంగా స్థిరత్వం సాదించాలి

### -కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్‌రెడ్డి



మరిపెడ,మార్చి31,ప్రభాతవార్త

నేటి యువత స్వయం ఉపాధి మార్గాలపై దృష్టి సారించా లని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటి పట్టణంలో షేక్ ఇమ్రాన్, షేక్ సలీంలు నూతనంగా ఏర్పాటు చేసుకున్న కార్‌జోన్ ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉపాధి మార్గాలపై దృష్టి సారించాలన్నారు. నిరుద్యోగులు చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని పలువురికి ఉపాధి కల్పించడంతో పాటు సమాజంలో ఆదర్శంగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గంధసిరి అంబరీష, రాంలాల్, అశోక్‌గౌడ్, ఉపేందర్, సుందర్, నరేష్‌రెడ్డి, వెంకన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదన్న మృతికి పలువురి సంతాపం



ఇల్లందు,అర్బన్,మార్చి,ప్రభాతవార్త31:

ఎన్డీ సీనియర్ నాయకుడు గండి యాదగిరి మృతి పార్టీకి తీరనిలోటు అని ఎన్డీ నాయకులు అన్నారు.శనివారం అయన



స్వగృహంలోని మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఎర్రజెండా కప్పి నివాళిలర్పించారు.అయనకు నివాళిలర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య,చంద్రఅరుణ,చిన్న చంద్రన్న, వెంకటేశ్వర రావు,సావిత్రి, ఫృధ్వీ, సంధ్య,నాగేశ్వరరావు,ఆవునూరి మధు,నాగేశ్వరరావు,రాసుద్దీన్,భానుచందర్,నాగలక్ష్మి, ఉపేందర్,కాంగ్రెస్ నాయకులు డానియల్,భద్రం,సీపీఎం,సీపీఏ ఆలేటి కిరణ్,దేవరకొండ శంకర్డ్,బంధం నాగయ్య,బిజేపి,సంజీవ్‌రెడ్డి నాగరాజు,టీఆర్ఎస్ నాయకుడు పరుచూరి వెంకన్నలు సైతం యాదగిరి కుటుంబాన్ని పరామర్శించారు.

## ఎస్సారెస్పి జలాలను విడుదల చేయాలి

### -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి



కురవి,మార్చి31,ప్రభాతవార్త

బోర్లు, బావులలో నీరు అడుగంటి పోవడంతో రైతులు వేసిన వరి పొలాలు ఎండిపోతున్నాయని వెంటనే ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పి జలాలను విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన కురవి గ్రామ శివారులో ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వందలాది ఎకరాల్లో పంటసాగు చేశారని తీవ్ర నీటి ఎద్దడి వలన ప్రభుత్వం సరైన సమయంలో స్పందించకపోవడంతో నోటి దగ్గరకు వచ్చిన పంట ఎండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సారెస్పి జలాలను విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. అదేవిధంగా పాలేరు రిజర్వాయర్ అడుగంటి పోయినందున ముందుజాగ్రత్తగా బావులను, బోర్లను మరామత్తు చేయించి నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. ఆయన వెంట కరణం రాజన్న, తురక రమేష్, నాయకులు, రైతులు ఉన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఆస్తి పన్ను వసూళ్లలో ఇల్లెందు పురపాలకానికి రెండవస్థానం

ఇల్లెందు, ప్రభాతవార్త:



ఆస్తి పన్నుల వసూళ్లలో ఇల్లెందు పురపాలకానికి రెండవస్థానం రావడం హర్షణీయమని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఇల్లెందు ద్వితీయ స్థానంలో నిలిచేందుకు సహకరించిన ప్రజలకు, కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో పన్నుల ట్యాక్స్‌లు చేసిన వివరాలను సీడీఎంఏ విడుదల చేసిందని సిరిసిల్ల మున్సిపాలిటీ మొదటి స్థానంలో నిలిచిందని రెండవ స్థానంలో ఇల్లెందు నిలవడం గర్వకారణమన్నారు. 100శాతం పన్నుల వసూళ్లు చేయాల్సిన అవసరమున్నప్పటికీ 94.82 శాతంతో రెండవ స్థానంలో నిలిచామన్నారు. 100 పన్నులు వసూళ్లయ్యేలా అధికారులు కృషి చేయాలని అందుకు పన్నులు బకాయిలు ఉన్న పట్టణ ప్రజలు సైతం మరింత సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పన్నుల వసూళ్లతోనే పురపాలకం అభివృద్ధి సైద్యమైద్దని చెప్పారు. నీటి పన్ను బిల్లులను సైతం ఆన్‌లైన్ చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామని

నీటి పన్నుల బకాయిదారులు సైతం వంద శాతం పన్ను బిల్లలను చెల్లించి పురపాలక అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఆర్థిక సంవత్సర బిల్లులను సైతం మందస్తుగానే చెల్లించి అభివృద్ధికి ము ందడుగు వేయాలని అన్నారు.

## క్రీస్తు బోదనలను ఆచరించి ముందుకు సాగుదాం



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఏసు క్రీస్తు బోధించిన సందేశాలను సమాజంలోని ప్రతి ఒక్కరు ఆచరించి జీవితంలో ముందుకు సాగితే ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని సిఎస్ఐ చర్చి ఛైర్మెన్, ఫాస్టర్ ఫ్రాంక్లిన్ అన్నారు. ఆదివారం ఈస్టర్‌ను పురస్కరించుకుని క్రైస్తవులు తమ కుటుంబ సభ్యులతో కలసి చర్చిలకు తరలివెళ్లారు. ఈస్టర్‌ను పురస్కరించుకుని 41 రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్దలతో క్రీస్తు చూపించిన సన్మార్గంలో ముందుకు సాగుతూ ఉపవాస దీక్షల అనంతరం ఈస్టర్ వేడుకలను నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ఈ క్రమంలో క్రైస్తవ కుటుంబ సభ్యులంతో మండలం, పట్టణాల్లోని చర్చిలన్నీ దైవ కీర్తనలతో బోధనలు, సందేశాలతో నిండిపోయాయి. ఈ సందర్భంగా చర్చి ఫాస్టర్లందరూ ఈస్టర్ ప్రత్యేకతను క్లుప్తంగా వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రేమానురాగాలతో ముందుకు సాగాలని అన్నారు. సమాజంలో ఉండే ప్రతి ఒక్కరూ ఏసు క్రీస్తు బోదించిన బోదనలను, సందేశాలను ఆచరిస్తూ జీవితంలో ముందుకు సాగితే మనిషిలో స్వార్థం, అధైర్యం వంటి భావాలు అంతమవుతాయన్నారు. 41 రోజులపాటు చేపట్టిన ఉపవాస దీక్షలో ఏసు క్రీస్తు నామాన్ని జపిస్తూ ఎంతో సహృదయంతో చేసిన దీక్షను కొనసాగించాలని తోటివారి పట్ల ప్రేమానురాగాలు, నిస్వార్థభావం, కష్టాలాలో కలివిడిగా ఉంటూ అందరిలోనూ ప్రత్యేక వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకోవాలని ప్రసంగించారు.

## బాలాజీ ఆలయ హుండీ లెక్కింపు



అన్నపురెడ్డిపల్లి, మార్చి 31, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో ఆదివారం హుండీ లెక్కింపుకార్యక్రమం నిర్వహించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ భేల్సింగ్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలసందర్భంగా వచ్చిన ఆదాయాన్ని లెక్కించగా 5 లక్షల 11 వందల 53 రూపాయల ఆదాయం సమకూరినట్లుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ పాకాల వెంకట రమణ, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలు బుద్ధి చెప్పినా కేసిఆర్ ఇంకా తీరు మార్చుకోలేదు

### -ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పిన ఆయన తీరు మార్చుకోలేదని ఇంకా దురహంకారంతో వ్యవహరిస్తున్నాడని, పల్లెబాటలు పట్టిన కేసీఆర్‌పై ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మండిపడ్డారు. యాదగిరిగుట్టలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎన్నో పథకాలను అమలు చేయడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు అన్ని విధాలుగా పథకాలు అందిస్తూ దానితో పాటు విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. గతంలో నువ్వు ఏమి చేయలేకనే ప్రజలు నీకు బుద్ధి చెబితే ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని రైతుల పొలాలకు వెళ్తున్నావని ప్రశ్నించారు. కాళేశ్వరం అని చెప్పి లక్షల కోట్లు దండుకొని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసావని అన్నారు. తెలంగాణ ప్రజలు నిన్ను విస్మరించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తేస్తే ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తూ మళ్ళీ రైతుల పొలాల్లోకి ఏ ముఖం పెట్టుకుని వెళ్తున్నావని మండిపడ్డారు. గత సంవత్సరం వర్షాలు తక్కువ పడటం వల్లే భూగర్భ జలాల్లో నీరు లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల కరువు రాలేదని, వర్షాలు లేక ప్రాజెక్టులన్ని ఎండిపోయాయని తెలిపారు. రైతుల పొలాలు ఎండిపోవడం బాధాకరమే, వారి గురించి మా ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు. గత ఎలక్షన్స్‌లో నిన్ను ఫామ్ హౌస్‌కు పరిమితం చేస్తే మళ్లీ ఎలక్షన్స్ వచ్చాయని పల్లెబాట పట్టావని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోటే రైతుల సంక్షేమం సాధ్యమవుతుందని బీర్ల ఐలయ్య అన్నారు. కేసీఆర్ చిల్లర మల్లర మాటలు బంద్ చేసి ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి ప్రతిపక్ష పాత్రను సంక్రమంగా వహించాలని అన్నారు.

## ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లింల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలోని మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. మనుషులంతా సోదర భావంతో ఉండాలని, అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని అన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ పదవీ విరమణ

దమ్మపేట, మార్చి 31 ప్రభాతవార్త:



దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కెవిఎస్ రంగారావు ఆదివారం పదవీ విరమణ చేశారు. ఆయన 1990లో కానిస్టేబుల్‌గా విధుల్లో చేరిన ఆయన తాను పనిచేసిన స్టేషన్‌లలో ఎలాంటి రిమార్కులు లేకుండా ఒక సేవా పథకం పొంది పలు క్యాష్ రివార్డులు పొంది గుర్తింపు తెచ్చుకున్నారు. 2022లో హెడ్ కానిస్టేబుల్‌గా ప్రమోషన్ పొంది అప్పటి నుండి దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందడం జరిగింది. ఈ సందర్భంగా రంగారావును అశ్వారావుపేట సిఐ జితేందర్‌రెడ్డి, దమ్మపేట ఎస్ఐ సాయికిషోర్‌రెడ్డి, అదనపు ఎస్ఐ డి సీమ, ఎఎస్ఐ ప్రతాప్‌రెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు.

## విజయ్‌బాబును కలిసిన మండల నాయకులు



దమ్మపేట, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర విద్య మౌలిక సదుపాయాల కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల నియామకం కాబడిన మువ్వా విజయ్‌బాబును మండల నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సత్తుపల్లి విచ్చేసిన మువ్వా విజయ్‌బాబును తెలంగాణ ఉద్యమ నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, దమ్మపేట మాజీ యాదవ సంఘం అధ్యక్షుడు తదితరులు కలిసి శాలువాతో సత్కరించారు.

## మహిళ రైతులకు పూల సాగుపై అవగాహన



దమ్మపేట, మార్చి 31 ప్రభాతవార్త:

మండల పరిధిలోని పూసుకుంట గ్రామంలోని రైతులకు తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ న్యూఢిల్లీ వారి సహకారంతో పూల సాగుపై ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూల పంటలతో పాటు బంతి సాగుపై మహిళా రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతులు ఒక్కొక్కరికి రూ.1000 విలువ చేసే విత్తనాలు, సాగు వివరాల పుస్తకాలు, జీవన ఎరువులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మీనారాయణ, ప్రణీత్ కుమార్, విజయకృష్ణ, ఉద్యాన అధికారి సందీప్, వ్యవసాయ విస్తరణ అధికారి రవీంద్ర, ప్రశాంత్, చంద్రశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవోదయకు ఎంపికయిన అభినవ్ కార్తీక్

అన్నపురెడ్డిపల్లి, మార్చి 31, ప్రభాతవార్త



ఆదివారం విడుదలయిన నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో మండల కేంద్రంలోనిన్యూ ఆక్స్‌ఫర్డ్ విద్యాలయ విద్యార్థి బొంకూరి అభినవ్ కార్తీక్ అర్హత సాధించి అభినందనలు అందుకుంటున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ విజయ భాస్కర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో పాఠశాల ప్రారంభించి9 సంవత్సరాలుగా కార్పోరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నామని, గత రెండు సంవత్సరాలుగా పాఠశాలలోనిఉపాధ్యాయులతో కలిసి పోటీ పరీక్షలకు శిక్షణ అందిస్తున్నామన్నారు. నేడు విడుదలయిన నవోదయ పరీక్షా ఫలితాలలోకార్తీక్ అర్హత సాధించటం సంతోషంగా ఉందని, గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థులభవిష్యత్తుకు బంగారు బాటలు వేసే ఒదుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు.




అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

దమ్మపేట రూరల్ ,మార్చి 31 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు జిసిసి మేనేజర్ సుగ్గల నర్సింహారావు తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కేంద్రానికి పరిసర ప్రాంతాల రైతులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని మల్లారం, గండుగులపల్లి ,జగ్గారం,గణేష్‌పాడు, మొద్దులగూడెం,దమ్మపేట పంచాయితీలలో మొత్తం 6 పంచాయితీలలో కేంద్రాల ఏర్పాటుకు సన్నాహాలు సిద్ధం చేశామని తెలిపారు. 2023- 24 సంవత్సరానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం మొదటి రకం ధాన్యం క్వింటాళ్ళకు రూ.2203 లకు, సాధారణ రకం రూ.2183 లకు గాను ప్రభుత్వ ధర నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ ఎన్.విజయ్ కుమార్ తో పాటుగా ఆయా సెంటర్ ల ఇన్ చార్జిలు పాల్గొంటారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



దమ్మపేట, మార్చి 31 ప్రభాతవార్త:

దమ్మపేట పట్టణానికి చెందిన దాగం రామాచారి అనే నిరుపేద కుటుంబానికి ఆదివారం ఆర్థిక సహాయం చేయడం జరిగింది. రామాచారికి ముగ్గురు కుమార్తెలు కాగా తల్లి మతిస్థిమితం లేక పోవడం, కూలి పనిచేసుకుంటూ ఉండటానికి ఇల్లు కూడా లేని దీన స్థితిలో ఉన్న సమాచారం తెలుసుకున్న పాల్వంచ పట్టణానికి చెందిన అంజి చారి రూ.5వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి ఇంట్లో వారికి కావల్సిన సరుకులు కొనుగోలు చేసి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామదుగు రామాచారి, కొడూరు నాగేశ్వరరావు, దాసరోజు రామారావు, మల్లారం కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ వేడుకల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే



దమ్మపేట, మార్చి 31 ప్రభాతవార్త:

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆదివారం మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ నేపథ్యంలో గ్రామంలో గల సిఎస్ఐ-ఆర్‌సిఎం ప్రార్థనా మందిరాల్లో ఈస్టర్ పండుగ సందర్భంగా సంఘస్థులు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే జారె పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన క్రైస్తవ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా అదే గ్రామానికి చెందిన భూక్యా లోకేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స తీసుకుంటున్న నేపథ్యంలో అతన్ని ఎమ్మెల్యే జారె పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే జారెతో పాటు కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## నమ్మించి నట్టేటా ముంచారు ...

### -తలాపున నీళ్ళు ఉన్నా వదలని ఇరిగేషన్ అధికారులు
### -నిట్టనిలువునా ఎండిపోయిన పంటపొలాలు
### -కేసిఆర్ ముందు బోరున విలపించిన అన్నదాతలు

*గుండాల, ప్రభాతవార్త :*

తలాపునే సాగు నీరు నిల్వ ఉన్నా ... అధికారుల అలసత్వంతో నేతల నిర్లక్ష్యంతో సాగునీటిని విడుదల చేయకపోవడంతో చేతికి



అందివచ్చిన పంటలు నిట్టనిలువునా ఎండిపోయాయని గుండాల మండలం మరిపెడగ గ్రామరైతులు కేసిఆర్ ముందు బోరున విలపించారు. రేపో... మాపో చేతికి అందాల్సిన పంటలు ఇరిగేషన్ అధికారుల పుణ్యమా అంటూ తమ పంట పొలాలు బీటలు బారి ఎండిపోతున్నా కనికరం చూపే



నాధుడే కరువయ్యాడని పలువురు రైతులు కన్నీరు, మున్నీరుగా విలపించారు. వందల కోట్లతో రిజర్వాయర్ నిర్మించినప్పటికి సాగునీరు రాకుండా అడ్డగోలుగా దోచుకున్న సంబంధిత అధికారులు చేతులు ఎత్తేయడంతో చేతికి రావాల్సిన పంటలు బీటలు బారాయి. దొరికిన చోటెల్లో అప్పులు చేసి తమ పంటలను సేద్యం చేశామని ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కడ అప్పులు చేర్చి తీర్చాలో దిక్కు తోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నామని గుండాల మండలంలోని వెల్మజాల, అనంతారం, సీతారాంపురం, బ్రాహ్మణపల్లి గ్రామాల రైతులు కేసిఆర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా మరిపెడగ రెవెన్యూ శివారు సమీపంలో ధరవత్‌తండాలో ఒక రైతు లక్షల రూపాయలు ధారపోసి ఐదు బోర్లు వేసినా చెమట చుక్క రాక చేతికి అందివచ్చిన పంటలు నిట్ట నిలువునా ఎండిపోవడంతో ఆత్మహత్య చేసుకోవాల్సిన దుస్థితి దాపురించిన కనికరం చూపే నాధుడే కరువవ్వడంతో పాటు ఎండిపోతున్న పంటలకు సాగునీరు ఇవ్వాల్సిన అధికారులు చేతులు దులుపుకుంటున్నారని మాజీ ముఖ్యమంత్రి ముందు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఆపన్నహస్తం అందేలా తమరు చొరవ చూపకపోతే చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొందని పలు రైతు కుటుంబాలు గోడు వెళ్లబుచ్చుకున్నారు. గుండాల మండలానికి సాగునీటిని విడుదల చేయకపోవడంతో పంట పొలాలు నిట్టనిలువునా ఎండిపోయాయని ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, ఎం.డి.ఖలీల్, శ్రీ మండడి రామకృష్ణారెడ్డిలు కేసిఆర్‌కు వివరించారు.

## సంత చైర్మన్‌ను సన్మానించిన మండల కాంగ్రెస్ నేతలు



*కారేపల్లి,మార్చి 31, ప్రభాతవార్త :*

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల ప్రకారం వైరా నియోజవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సొసైటీ డైరెక్టర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్యను మండల కాంగ్రెస్ పార్టీ ఆదివారం కారేపల్లిలోని పార్టీ కార్యాలయంలో శాలువాతో సన్మానించి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ.... ఐలయ్య ఎంతో సీనియర్ నేత అని, ఆయన కాంగ్రెస్ పార్టీలోకి రావడం నిజంగా హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, ఎస్టీ సెల్ నాయకులు మేదరి టోనీ, సీనియర్ నాయకులు సట్టు వీర్భద్రం, జిల్లా ఎస్టీ సెల్ నాయకులు భీముడు నాయక్, బాబూ, కడియాల సుధాకర్, బోడ సేత్రామ్, ఈరు నాయక్, వినోద్ నాయక్, హచ్చు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేతలు



*కారేపల్లి మార్చి 31, ప్రభాతవార్త :*

సింగరేని మండలం బాజు మల్లయ్యగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు స్థానిక డీలర్ బానోతు బాసు కుమారుడు వెంకటేష్ వివాహ వేడుకలకు ఆదివారం టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షులు పగడాల మంజుల కాంగ్రెస్ నేతలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, పార్టీ నాయకులు బానోతు రామ్మూర్తి నాయక్, ధరావత్ భద్రునాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు మేదరితోని, భీముడు, సైదులు, సేత్రం, భావ్‌సింగ్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## యాదన్నకు మాస్ లైన్ నివాళి



*కారేపలి, మార్చి 31, ప్రభాతవార్త :*

సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ సీనియర్ నాయకులు బండి యాదన్న అనారోగ్యంతో శనివారం సాయంత్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో మృతి చెందారు. మాస్ లైన్ కారేపల్లి, కామేపల్లి సంయుక్త మండలాల కమిటీ కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎస్వీ రాకేష్, మండల నాయకులు గుగులోతు తేజలు ఆదివారం ఆయన భౌతికఖాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... యాదన్న అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొని ప్రజాసేవకే అంకితమైయ్యారని, ఆయన మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిక్కసాని భాస్కర్, వేములపల్లి వీరన్న, రంగ్య, తాటి పాపారావు, ఎర్రన్న, ముత్తి నాగేశ్వరరావు, చీమల వెంకన్న, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గుగులోత్ సుగుణకు ఎంపీటీసీ నివాళి



*కారేపల్లి,మార్చి 31, ప్రభాతవార్త :*

మండలంలోని తొడితలగూడెం పంచాయితీ పంతులు నాయక్‌తండా గ్రామానికి చెందిన గుగులోత్ సుగుణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. తొడితలగూడెం ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్, బనాటత్ కుమార్‌లు ఆదివారం ఆమె దశదినకర్మకు హాజరై, సుగుణ చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు బన్సీలాల్, లక్ష్మణ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల 15వరకే రేషన్ బియ్యం పంపిణీ

*కారేపల్లి, మార్చి 31, ప్రభాతవార్త :*

మండలంలోని ఆహార భద్రత కార్డు లబ్ధిదారులు ప్రతి నెల 1 నుంచి 15వ తేదీలోగానే రేషన్ బియ్యం సరుకులను డీలర్ల నుండి తీసుకెళ్ళాలని మండల తహశీల్దార్ సంపత్ కుమార్ తెలిపారు.



కారేపల్లిలో ఆయన మాట్లాడుతూ.... పౌర సరఫరాల రాష్ట్ర కమిషనర్ ఆదేశాల మేరకు ఏప్రిల్ నెలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని జిల్లాలోని కార్డుదారులకు ఉచితంగా 15వ తేదీ వరకు మాత్రమే పంపిణీ చేయడానికి ఆదేశాలు జారీ చేశారన్నారు. డీలర్లు రేషన్ షాపుల వద్ద సమయాన్ని పాటించాలని సూచించారు.

# ఎండిన పంటపొలాలను పరిశీలించిన కేసిఆర్

### -ఎకరానికి రూ.25వేలు పరిహారం అందించాలని డిమాండ్

*ప్రభాతవార్త, సూర్యాపేట :*

రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల సమస్యలు పట్టడం లేదు. ప్రజల అవసరాలను పక్కకు పెట్టి పరిపాలన కొనసాగిస్తున్నారు. నాలుగు మాసాల కాలంలో రైతులకు ఒరగబెట్టింది ఏమీ లేదు. కరువు సమస్య నెలకొంది. ఒక వైపు ప్రజలు, మరోవైపు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ యాసంగి సీజన్‌లో ఎండిన వరిపైర్లను పరిశీలిస్తే దుఃఖ వస్తుంది. రైతుల బాధలు వర్ణనాతీతం. నిత్యం రైతాంగం సమస్యలతో సతమతమవుతుంది. అయినప్పటికి రైతుల సమస్యలను పరిష్కరించడంలో జరిగిన పంట నష్టానికి పరిహారం చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి, అర్వపల్లి మండలాల్లో ఎండిన వరిపైర్లను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సూర్యాపేట మండలం ఎర్కారం గ్రామంలో, తుంగతుర్తి మండలం వెలుగుపల్లి గ్రామాల్లో ఎస్.ఆర్.ఎస్పీ ఆయకట్టు



కింద ఎండిపోయిన వరిపొలాలను పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల ఇబ్బందులను చూస్తుంటే గుండె తరుక్కుపోతుందని ఎకరానికి రూ. 25వేలు నష్టపరిహారం అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అకాల వర్షాలతో ఈదురు గాలులకు పంట నష్టం జరగగా ఎకరానికి రూ.10వేలు నష్టపరిహారం అందజేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టంపై సర్వే చేస్తున్నామని అంటున్నారే తప్ప ఎక్కడ రూపాయి నష్టపరిహారం అందించిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో కరువు ఛాయలు నెలకొన్నాయని అన్నారు. విద్యుత్ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో మిగులు విద్యుత్ ఉండగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల వ్యవధిలోనే తిరిగి సమస్యను తీసుకొచ్చిందని అన్నారు. విపరీతంగా మోటార్లు కాలిపోవడం, నాగార్జున సాగర్ డ్యాంలో 13, 14 టీఎంసీ నీరు ఉన్నప్పటికి సక్రమంగా సరఫరా చేయడంలో విఫలమైందని అన్నారు. సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు ఉండడానికి ఒకప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని కేసిఆర్



అన్నారు. సదరు లోపాల కారణంగా సక్రమంగా నీరు సరఫరా చేయలేకపోతున్నారని అన్నారు. ఈ వేసవిలో ప్రజలు సాగునీటి సమస్యను తీవ్రంగా ఎదుర్కొక తప్పదన్నారు. తిరిగి వర్షాలు పడేంత వరకు ప్రజలు, రైతులకు ఇబ్బందులు తప్పవన్నారు. ఎండిన వరిపైర్లను పరిశీలించిన అనంతరం రైతులతో ముచ్చటించి సమస్యలు పరిష్క రించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చా రు. ప్రభుత్వంతో పోరాడి పరిహారం అందించేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటానని అన్నారు.

## నవోదయకు తుటారి ప్రశాంత్‌కుమార్ ఎంపిక

తల్లాడ, మార్చి 31, ప్రభాతవార్త



స్థానిక బాలభారతి విద్యాలయంకు చెందిన విద్యార్థి తుటారి ప్రశాంత్‌కుమార్ మండల స్థాయిలో నవోదయ ప్రవేశ పరీక్షకు ఎంపికయ్యాడు. ఆరవ తరగతి ప్రవేశ పరీక్షకు అర్హత సాధించడంతో పాఠశాల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, డైరెక్టర్ శ్రావణి, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, ఇంఛార్జి లగడపాటి మాధవి, ఉపాధ్యాయులు వెంకటేష్, సునీత తదితరులు ప్రశాంత్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు.

## అంజమ్మకు గౌరవ డాక్టరేట్



ఖమ్మం రూరల్, మార్చి 31, ప్రభాతవార్త

మానవ హక్కుల పరిరక్షణ ప్రజాసమితి జిల్లా అధ్యక్షురాలు తోటకూరి అంజమ్మకు గౌరవ డాక్టరేట్ లభించింది. ఆదివారం తమిళనాడు రాష్ట్రం ఉసూరు క్లారిస్టా 5స్టార్ హోటల్‌లో ఏసియా ఇంటర్ నేషనల్ కల్చర్ అకాడమీ వారి ఆధ్వర్యంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. పలు సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించినందుకుగాను తోటకూరి అంజమ్మ ప్రముఖుల చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అంజమ్మ మాట్లాడుతూ తనకు ఈ గౌరవ డాక్టరేట్ వచ్చినందుకు గర్వ పడుతున్నానని, తన బాధ్యతగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జడ్జి డాక్టర్ జె.హరిదాస్, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఏవి.నాగేశ్వరరావు, డాక్టర్ ఎం.రాజగోపాల్ డాక్టర్ శిప్ప తదితరులు పాల్గొని డాక్టరేట్ అవార్డును ప్రదానం చేశారు.

## సింగరేణి ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడిగా నర్సింహారావు ఎన్నిక

సత్తుపల్లి, మార్చి 31, ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియా సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షుడిగా కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఇంతకు ముందు కొత్తగూడెం ఏరియా సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షుడిగా జేవీఆర్ ఓసీ ప్రాజెక్టు అధికారి వెంకటాచారి బాధ్యతలు నిర్వర్తించారు. ఈయన ఇటీవల కార్పొరేట్ ఏరియాకు బదిలీ అయిన సందర్భంగా సింగరేణి జిఎం షాలెం రాజు ఆదేశాల మేరకు ఆదివారం సత్తుపల్లి గెస్ట్‌హౌస్‌లో సీనియర్ అధికారులు పీవిసి మైన్ ఏజెంట్ బూర రవీంధర్, కొత్తగూడెం ఏరియా ఎస్ఓ టూ జిఎం కోటిరెడ్డిల పర్యవేక్షణలో ఈ ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షుడిగా కిష్టారం ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన అధ్యక్షులు ఎంవి. నర్సింహారావు మాట్లాడుతూ ఈ ఎన్నిక ప్రక్రియ సజావుగా జరిగేందుకు ఏర్పాటు చేసిన సింగరేణి జిఎం షాలెం రాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గనుల మరియు డిపార్ట్‌మెంట్స్ అధికారులు మరియు సంఘంలోని కార్యదర్శి ఉపేందర్, ఉపాధ్యక్షులు రమేష్, అజ్మీర, మరియు శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ ప్రదీప్, ట్రెజరర్ శ్రీనివాస్, జాయింట్ ట్రెజరర్ వైవి. రావులు పాల్గొన్నారు.

## రంజాన్ సరుకులు పంపిణీ

భువనగిరి ప్రభాతవార్త:

రంజాన్ మాసం సందర్భంగా మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నిరుపేద ముస్లిం మైనార్టీలకు ఆదివారం జిల్లా మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎండి.ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో 2 లక్షల విలువ చేసే నిత్యావసర సరుకులను పట్టణంలోని ఇస్లాంపూర మసీద్ వద్ద పంపిణీ చేసారు.

## పాయ్‌పూర్ పెద్ద చెరువు అక్రమణలపై అధికారుల సర్వే

- వార్త దినపత్రికకు స్పందన



కల్లూరు, మార్చి 31, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని పాయ్‌పూర్ పెద్ద చెరువులో 51.7 ఎకరాల ముంపు భూమిని కొంత మంది వ్యక్తులు ఆక్రమంచి పాస్ పుస్తకాలు తీసుకుని ధరణిలో నమోదు అయిన విషయం వార్త దినపత్రికలో



ప్రచురణ అయిన విషయం విధితమే. ఈ మేరకు స్పందించిన జిల్లా కలెక్టర్ పాయ్‌పూర్ పెద్ద చెరువు ఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టి నివేదిక అందించాలని ఆదేశించడంతో అధికారులు హుటాహుటీన శనివారం సాయంత్రం పాయ్‌పూర్ పెద్ద చెరువు ముంపు భూములకు సంబంధించి సర్వే చేపట్టారు. జల వనరుల శాఖ డిఈ రత్నాకర్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ స్టాలిన్, సర్వేయర్ అశోక్‌లతో పాటు సిబ్బంది సర్వే నిర్వహించి చెరువు హద్దులు నిర్ణయించారు. మళ్ళీ మరోసారి జాయింట్ సర్వే నిర్వహిస్తామని అధికారులు పేర్కొన్నారు. ప్రాథమిక సర్వేకు సంబంధించి వివరాలను జిల్లా కలెక్టర్‌కు పంపనున్నారు. అక్రమ పాస్‌పుస్తకాలు పొంది ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధుతో పాటు వివిధ బ్యాంక్‌లలో వ్యవసాయ ఋణాలు పొందిన విషయంపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పించనున్నట్లు తెలుస్తోంది.

## ఆరవ తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాలలో ప్రతిభా విద్యార్థుల ప్రభంజనం

కల్లూరు, మార్చి 31, ప్రభాతవార్త





ఆదివారం ప్రకటించిన జవహర్ నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాలలో స్థానిక ప్రతిభ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు విద్యార్థులు బానోత్ సుశాంత్ నాయక్, భూక్య చరిష్మకలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆరవ తరగతిలో ప్రవేశానికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం లక్కినేని రఘు, లక్కినేని ప్రసాద్, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

## భద్రాచలానికి శ్రీరామ భక్తుల పాదయాత్ర

కల్లూరు, మార్చి 31, ప్రభాతవార్త

కల్లూరు మండలం పేరువంచ నుండి భద్రాచలంకు ఆదివారం శ్రీరామ భక్తులు పాదయాత్రగా బయల్దేరారు. వంద మంది మహిళా భక్తులు, పురుషులు కలిసి పాదయాత్రగా తరలివెళ్ళారు. వీరికి మజ్జిగ ప్యాకెట్లు, అరటి పండ్లు, గ్రామ కాంగ్రెస్ నాయకులు గోపాలరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి చందర్‌రావు, మధుసూధన్‌రెడ్డి, కిరణ్, నరేష్, తిరుపతిరావు, మురళి, యాసా శ్రీకాంత్, నోటి కృష్ణారెడ్డి, భరత్, బాగం ప్రభాకర్‌లు వీరి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు.






సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## కిరణ్ ఆశయాల సాధన కోసం కార్మికులంతా పోరాడాలి



తల్లాడ, మార్చి 31, ప్రభాతవార్త

కామ్రేడ్ వి. కిరణ్ ఆశయాల సాధన కోసం కార్మికులంతా పోరాడాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి షేక్ లాల్‌మియా పిలుపునిచ్చారు. ఆదివారం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. కిరణ్ సంస్మరణ సభ ఎఫ్‌టియు ఆధ్వర్యంలో తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షేక్ లాల్‌మియా కిరణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ కిరణ్ ఆటో కార్మికుల కోసం ఎనలేని సేవలు చేశారని, ఆటో రంగ చరిత్రలోనే చెరగని ముద్ర వేశారని కొనియాడారు. కిరణ్ లేని లోటు పూడ్చలేనిదని, కిరణ్ ఆశయాల సాధన కోసం కార్మికులంతా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియూ జిల్లా ఉపాధ్యక్షులు డి. శ్రీనివాసరావు, రవి, నాగబాల రామారావు, సుధాకర్, ఖాజామియా, సతీష్, నరసారావు, గోపి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వృద్ధ మహిళలకు నిత్యావసరాలు వితరణ



తల్లాడ, మార్చి 31, ప్రభాతవార్త

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, నాగపద్మ వివాహ దినోత్సవం సందర్భంగా ఆదివారం 30 మంది నిరుపేద వృద్ధ మహిళలకు నిత్యావసర సరుకులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, క్లబ్ డిసి ఎంజెఎఫ్ మిట్టపల్లి నరసింహారావు, సెక్రటరి నంబూరు కనకదుర్గ ప్రసాద్, డిస్టిక్ జిఎల్‌టి సెక్రటరి కర్నాటి లక్ష్మారెడ్డి, డిసి దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, ట్రెజరర్ బెల్లంకొండ ఆంజనేయులు, ఎంజెఎఫ్ యాచవరపు వెంకటరెడ్డి, శీలం వెంకటరెడ్డి, కటికి వెంకటేశ్వర్లు, వేమిరెడ్డి సీతారామిరెడ్డి, గుర్రాల రామబ్రహ్మారెడ్డి, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలిపారు.



# పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి

## -ఎకరానికి రూ.30వేలు నష్టపరిహారం ఇవ్వాలి -ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు డిమాండ్



***నేలకొండపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:***
వరి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, ఎకరానికి రూ.30వేలు నష్టపరిహారం ఇవ్వాలని బిఆర్ఎస్ లోక్‌సభాపక్ష నాయకుడు, ఖమ్మం ఎంపి నామా నామా నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. ఆదివారం నేలకొండపల్లి నందు ఎండిన పంట పోలాలను బిఆర్ఎస్ ప్రతినిధి బృందం పరిశీలించింది. వరి పంట నష్టపోయిన రైతులు మన్నె శ్రీనివాసరావు, కూరాకుల నాగేశ్వరరావులకు చెందిన వరి పంట పొలాలను వారు పరిశీలించారు. పంట నష్టం వివరాలను వారు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపి నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నుంచి సాగు నీరు విడుదల చేసి ఎండిపోతున్న పంటలను కాపాడాలని ఆయన చెప్పారు. గ్రామాలలో సాగు, తాగునీటి సమస్యలను తక్షణమేపరిష్కరించాలని ఆయన చెప్పారు. ప్రభుత్వ నిర్లక్షం వల్లనే రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ పాలనలో ఏఒక్క రైతు పంట ఎండిపోకుండా సకాలంలో సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకున్న ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కిందన్నారు. ఎండిన పంట పొలాలను పరిశీలించిన బిఆర్ఎస్ ప్రతినిధి బృందంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, మదన్‌లాల్, చంద్రావతి, డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బ్రహ్మయ్య, డిసిఎంఎస్ డైరక్టర్, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ నాగుబండి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొమ్మెర రామ్మూర్తి, మరికంటి రేణుబాబు, పట్టణ బిఆర్ఎస్ కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ మండల నాయకులు కాసాని నాగేశ్వరరావు, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, కొండా కనకప్రసాదు, బచ్చలకూరి శ్రీనివాసరావు, ఎస్‌కే.హెస్సేన్, జటంగి వెంకన్న, బాజా నాగేశ్వరరావు, వివిద గ్రామాల ఎంపిటిసి మెంబర్‌లు, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను రెచ్చగొట్టే చర్యలను

# బిఆర్ఎస్ నేతలు మానుకోవాలి: రాయల



***నేలకొండపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:***
రైతులను రెచ్చగొట్టే చర్యలను బిఆర్ఎస్ నాయకులు మానుకోవాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్ద చైర్మన్ రాయల నాగేశ్వరరావు హెచ్చరించారు. గత ఐదేళ్ళలో ఏనాడు రైతుల గురించి పట్టించుకోని బిఆర్ఎస్ ఎంపి నామా నాగేశ్వరరావు నేడు రైతుల పేరుతో పర్యటనల చేస్తూ మోసలికన్నీరు కారుస్తున్నాడని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. ఆదివారం నేలకొండపల్లిలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు స్ధానిక విలేకరులతో రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ వర్షాలు వస్తాయని, చెరువులు, రిజర్వాయర్‌లు నిండుతాయని రైతులు ఎంతో ఆశతో పంటలు సాగు చేస్తున్నారని, దురదృష్టవశాత్తు వర్షాలు రాకపోవడం, భూగర్బజలాలు ఎండిపోయి సాగునీటి కొరత ఏర్పడిందని ఆయన చెప్పారు. సకాలంలో సాగునీరు రాని పరిస్దితి నెలకొందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ఎప్పటికప్పుడు సంభందిత మంత్రులు, అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ రైతుల పంటలు కాపాడేందుకు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. ఏప్రిల్ 1వతేదీ నుంచి పాలేరు రిజర్వాయర్‌కు త్రాగునీటిని అందంచేందుకు సిఎం రేవంతరెడ్డి ఆధికారులను ఆధేశించారని ఆయన చెప్పారు. త్రాగునీటి విడుదల తమ పర్యటనలు, పోరాటాల వల్లనే సాధ్యమైందని చెప్పుకునేందుకు బిఆర్ఎస్ నాయకులు

ఆరాటపడుతూ పర్యటనలు చేస్తున్నారని ఆయన చెప్పారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి రైతులు, ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, జిల్లా కాంగ్రేస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్-1 బొడ్డు బొందయ్య, మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, కొడాలి గోవిందరావు, మైసా శంకర్, మామిడి వెంకన్న, గెల్లా జగన్‌మోహన్‌రావు, రేగూరి హనుమంతరావు, దోసపాటి చంద్రశేఖర్, బచ్చలకూరి నాగరాజు, కడియాల నరేష్, వేగినాటి లక్ష్మీనర్సయ్య, గుండా బ్రహ్మం, కొమ్మూరి నరేష్, రాయపూడి నారాయణరావు, గుడిపాటి ముక్కంటి, కొండబాల రాంబాబు, చెరకు రంగయ్య, తేజావత్ కోటేశ్వరరావు, రెడ్డిమళ్ళ బాబురెడ్డి, గుడిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు

***కామేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:***



కామేపల్లి మండల పరిధిలోని ముచ్చర్ల 33/11కెవీ ఉపకేంద్రం పరిధిలోని 11కేవీ బిన్ బంజర ఫీడర్‌లోని బీన్ బంజర, రేపల్లెవాడ, టేకులపల్లి గ్రామాలలో సోమవారం ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు ఆదివారం తెలిపారు. ఈ విషయాన్ని గృహ వినియోగదారులు, వ్యవసాయ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు. చెట్ల కొమ్మలు తొలగింపు కార్యక్రమం, లైన్ల మరమ్మత్తులు ఉన్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు.

## ఉపాధి హామీ కూలీల కనీస వేతనం పెంపు



***కామేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:***
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనిచేస్తున్న కూలీలకు కనీస వేతనాన్ని కేంద్ర ప్రభుత్వం రూ.300లుగా నిర్ణయించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2023-24) కనీస వేతనం రూ.272లుగా అమలు చేస్తున్నారు. దానికి అదనంగా మరో రూ.28 జోడించి ఏప్రిల్ నుంచి మొదలయ్యే కొత్త ఆర్థిక సంవత్సరంలో (2024-25) రూ.300లు ఇవ్వనున్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఊట్కూరులో ముస్తాబైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం





***కామేపల్లి, మార్చి 31, ప్రభాతవార్త :***
కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామంలో శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం ముస్తాబైంది. ఏప్రిల్ 1 నుండి 4వరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆలయాన్ని అన్ని రంగాల్లో ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో ముంచేత్తారు. గ్రామంలో శ్రీ వినాయక, శ్రీ రామలింగేశ్వరస్వామి, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ నందీశ్వరుని, శ్రీ జంట నాగమయ్య, శ్రీ నవగ్రహముల ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు, ఆంబోతు అచ్చువేయు కార్యక్రమం నిర్వహించేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. అనంతరం 4వ తేదీన ఆయా కార్యక్రమాలతో పాటు అన్నదానం నిర్వహించనున్నారు. 1న యాగశాలకు మామిడి తోరణములు కట్టుట, 2న యాగశాల ప్రవేశం, అఖండ దీప స్ధాపన, అంకురార్పణ, ఊరేగింపు, 3న క్షీరాదివాసం, రుద్రహోమం, 4న ప్రతిష్టాపన, పూర్ణాహు/తి, ఆంబోతుకు అచ్చువచేయుట, అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన రాయల



***నేలకొండపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:***
ఇటీవల ఆచార్లగూడెం గ్రామంలో మృతి చెందిన పలువురి మృతుల కుటంబాలను ఆదివారం రాష్ట్ర గిడ్డంగుల సంస్ద చైర్మన్ రాయల నాగేశ్వరరావు పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు రేగూరి హనుమంతరావు, బచ్చలకూరి నాగరాజు, మాగం సైదులు, చిట్టా సైదిరెడ్డి, పులిమి వీరారెడ్డి, లిక్కి మల్లేశం, కొలికపొంగు సీతారాములు, లిక్కి గంగరాజు, పిన్నబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పండితాపురం పశువుల సంత వేలం లేనట్లే..!

***కామేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:***



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని పండితాపురం శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల వారాంతపు సంత బహిరంగ వేలం నిలిచిపోయింది. ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల కోడ్ వస్తుందనే ఆలోచనతో సంబంధిత అధికారులు మార్చి 4న, 11వ, తేదీన వేలం నిర్వహించిన ప్రభుత్వ మద్దతు ధర రూ.2,40,11,840లు రాకపోవడంతో వాయిదా వేశారు.

# నేటితో పదేళ్లు...!

-ఏప్రిల్ 1,2015 భద్రాచలం నూతన బ్రిడ్జికు శంకుస్థాపన


భద్రాచలం నూతన బ్రిడ్జి నిర్మాణంకు సంబంధించి శంకుస్థాపన 1-4- 2015న జరిగింది. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారులు మరియు నౌకాయాన శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ ఈ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆ నాడు రాష్ట్ర రహదారులు, భవనాలు మరియు స్త్రీ, శిశు అభివృద్ధి శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు ఆనాడు ఈ వేడుకకు హాజరయ్యారు. బ్రిడ్జి నిర్మాణ శంకుస్థాపన పనులు ప్రారంభమై నేటికి ఖచ్చితంగా పదవ సంవత్సరంలోకి అడుగు పెడుతోంది. పదేండ్లు పాటు నిర్మాణం కొనసాగినా నేటికి భద్రాచలం నూతన బ్రిడ్జి ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడం శోచనీయం. ప్రస్తుతం ఉన్న పాత బ్రిడ్జి మరమ్మత్తులకు నోచుకున్న నేపథ్యంలో రాకపోకల రద్దీ పెరిగిన క్రమంలో నూతన బ్రిడ్జి నిర్మాణ ఆవశ్యకత ఏర్పడింది. 1.2 కిలోమీటర్ల పొడవునా గోదావరి నదికి అడ్డంగా ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. 37 పిల్లర్లతో ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగింది. రాజ్‌దీప్ కన్‌స్ట్రక్షన్స్ వారు ఈ బ్రిడ్జి నిర్మాణ పనులను రూ.65కోట్ల అంచనా వ్యయంతో చేపట్టారు. గుత్తేదారుల తీవ్ర నిర్లక్ష్యంతో ఈ బ్రిడ్జి ఇన్నాళ్ళపాటు నిర్మాణం జరుగుతూనే ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల ఈ బ్రిడ్జి కంటే వెనకాల ప్రారంభం అయిన అన్ని బ్రిడ్జిలు నిర్మాణానికి నోచుకొని రాకపోకలు సాగిస్తుండగా భద్రాచలం నూతన బ్రిడ్జి నిర్మాణం మాత్రం నత్తనడకగా సాగుతూనే ఉంది. ప్రస్తుతం నేషనల్ హైవే డిపార్టుమెంట్ అధికారుల సమక్షంలో బ్రిడ్జి నిర్మాణ పనులు సాగుతున్నట్లు తెలుస్తోంది. మరి గుత్తేదారులు ఎందుకు ప్రత్యక్షంగా నిర్మాణ పనుల్లో పాలుపంచుకోవడం లేదో అంతు చిక్కని ప్రశ్న. 90 శాతం బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి అయినట్లేనని సంబంధిత శాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. అయితే ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణ పనులు చివరి దశలో ఉన్నాయి. అప్రోచ్ రోడ్డు నిర్మాణం

భద్రాచలం, ప్రభాతవార్త : ఒకటి కాదు .. రెండు కాదు ... ఏకంగా పదేళ్ళ ప్రస్థానం. భద్రాచలం నూతన బ్రిడ్జి శంకుస్థాపన జరిగి ఖచ్చితంగా నేటికి పదో సంవత్సరం. ఈ బ్రిడ్జి కంటే రాష్ట్రంలో వెనకాల ప్రారంభం అయిన బ్రిడ్జిలన్నీ నిర్మాణం పూర్తి అయ్యాయి. భద్రాచలం కొత్త బ్రిడ్జి నిర్మాణం మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఏజెన్సీ ప్రాంతం అని చిన్న చూపో ... లేక అడిగే నాథుడే లేడనే ధైర్యమో ...? ఏమో కానీ భద్రాచలం బ్రిడ్జిపై ఇన్నాళ్ళ పాటు నిర్లక్ష్యపు నీడలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. ఇటీవల రాష్ట్ర మంత్రి తుమ్మల ఈ బ్రిడ్జి నిర్మాణంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది శ్రీరామనవమికి బ్రిడ్జిపై రాకపోకలు కొనసాగాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో కాస్త బ్రిడ్జి నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. మరి శ్రీరామనవమికి రాకపోకలు వీలు కలిగేనా అన్నది వేచి చూడాల్సిందే.

సాగుతోంది. రంగుల పని కూడా పూర్తి కావాల్సి ఉంది. చిన్న చిన్న పనులు కూడా చేపట్టాల్సి ఉంది. శ్రీరామనవమికి మరో రెండు వారాల గడువు మాత్రమే మిగిలి ఉండగా ఈ లోగా మిగిలిన 10 శాతం బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి అవుతాయా .. లేదా అన్నది వేచి చూడాల్సిందే.

-పాత బ్రిడ్జి సం“గతి” ఏంటి ?

భద్రాచలం దివ్యక్షేత్రానికి ఒకప్పుడు యాత్రికులు రావాలంటే బూర్గంపాహాడ్ నుంచి పడవ దాటి రావాల్సి వచ్చేది. ఈ క్రమంలో ఆనాడు పెద్ద పడవ ప్రమాదం చోటుచేసుకున్నట్లు వందలాది సంఖ్యలో భక్తులు మృత్యువాత పడినట్లు ఇది దేశవ్యాప్త సంచలనం కావడంతో భద్రాచలం గోదావరి నదికి అడ్డంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. 6-12-1959లో ఆనాడు గోదావరి నదికి అడ్డంగా బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి చేతులమీదుగా ఈ బ్రిడ్జి నిర్మాణం శంకుస్థాపన జరిగింది. పటేల్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్ బొంబే వారు ఈ బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టారు. 1965లో ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగి రాకపోకలు ప్రారంభం అయినట్లు తెలుస్తోంది. పాత బ్రిడ్జిపై రాకపోకలు ప్రారంభమై దాదాపు 59 సంవత్సరాలు కావస్తుంది. ఇటీవల కాలంలో ఈ బ్రిడ్జి మరమ్మత్తులకు గురైంది. బ్రిడ్జి ఆద్యాంతం పగుళ్ళు ఏర్పడుతుంది. ఈ క్రమంలో నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. పాత బ్రిడ్జిపై భారం తగ్గుతుందని, నూతన బ్రిడ్జి నిర్మాణం చేయాల్సి వస్తుంది. అయితే కొత్త బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే రాకపోకలు ఎలా చేస్తారన్నది వేచి చూడాలి. వన్‌వే రోడ్డు మార్గంలో వాహనాల రాకపోకలను నిర్వహిస్తారని తెలుస్తోంది. పాత బ్రిడ్జి మరమ్మత్తులు తక్షణమే చేపట్టాల్సి ఉంది. ఇందుకు సంబంధించి నేషనల్ హైవే అధికారులు సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తుంది. బ్రిడ్జిపై మరో లేయర్ వేస్తారని,ఇందుకు సంబంధించి టెస్టులు కూడా జరిగాయని వినికిడి.


బ్రిడ్జి నిర్మాణం ఫైల్ ఫోటో




-ఏప్రిల్ 1,2015 భద్రాచలం నూతన బ్రిడ్జికు శంకుస్థాపన
-పదేళ్ళుగా సాగుతూనే ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులు
-శ్రీరామనవమికి రాకపోకలు సాధ్యమయ్యేనా ?
-తుది దశలో బ్రిడ్జి నిర్మాణ పనులు
-పాత బ్రిడ్జి సం“గతి” ఏంటి ?


ప్రస్తుతం 90 శాతం పూర్తి అయిన బ్రిడ్జి పనులు



# ‘ఎన్నికల’పై పోలీస్ నిఘా

- జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టులు
- ఎస్పీ సూచనల మేరకు వాహనాల తనిఖీల ముమ్మరం
- అక్రమ మద్యం, డబ్బు రవాణా కాకుండా చర్యలు
- 12 ఇంటర్ స్టేట్, 10 డిస్ట్రిక్ట్ బోర్డర్ చెక్ పోస్టులు
- అక్రమంగా నగదు, మద్యం రవాణా చేస్తే క్రిమినల్ కేసులు

కొత్తగూడెం క్రైం, మార్చి 31 - ప్రభాతవార్త: లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో జిల్లా పోలీసులు అలెర్ట్ అయ్యారు. ఎన్నికలు సజావుగా జరిగేలా గట్టి నిఘా ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు దిశానిర్దేశంతో పోలీస్ యంత్రాంగం చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ఎలాంటి అక్రమ మద్యం, డబ్బు రవాణా కాకుండా చూస్తున్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి వచ్చిపోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.50 వేలకు మించి డబ్బు రవాణా చేస్తే వాటిని ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ టీములు, పోలీసులు సీజ్ చేస్తారు. ఆ సీజ్ చేయబడిన నగదు విడుదల కోసం సరైన పత్రాలు, ఆధారాలతో జిల్లా సహకార అధికారి కార్యాలయంలో సమర్పిస్తే జిల్లా గ్రీవెన్స్ కమిటీ ధరఖాస్తులను పరిశీలించి నిజనిర్ధారణ చేసి ఆ నగదును సదరు వ్యక్తులకు అందజేస్తారు. అలా కాని పక్షంలో నగదు మొత్తంను సీజ్ చేస్తారు.

- లోక్‌సభ ఎన్నికలకు గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు

లోక్‌సభ ఎన్నికలు 2024నకు సంబంధించి ఎన్నికల కోడ్ అమలు అయినందున జిల్లా కలెక్టర్ జిల్లా గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో జిల్లా సహకార అధికారి కన్వీనర్‌గా, ప్రాజెక్టు డైరెక్టర్ డీఆర్‌డీఏ, అసిస్టెంట్ ట్రెజరీ అధికారులు మెంబర్లుగా ఉంటారు., సరైన పత్రాలు, ఆధారాలు లేకుండా రూ.50 వేల కన్నా ఎక్కువ నగదును, రూ.10 వేల కన్నా ఎక్కువ విలువ చేసే వస్తు సామాగ్రిని తీసుకొని ప్రయాణించవద్దని సూచనలు చేశారు. ఒకవేళ అలా జరిగితే ఆ నగదును ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ, పోలీసులు ఎన్నికల నిబంధనల మేరకు సీజ్ చేస్తారు. ఆధారాలు చూపిస్తే వాటిని విడుదల చేస్తారు.

- ఎన్నికలపై పోలీసుల నిఘా...

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పటిష్టమైన



చర్యలు చేపట్టడం జరుగుతోంది. ఇందులో భాగంగా జిల్లాలోని సరిహద్దు కలిగి ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ సమావేశమై పలు సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జిల్లాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద అధికారులు సమన్వయం పాటిస్తూ ఎప్పటికప్పుడు పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. ఎన్నికల్లో అక్రమంగా మద్యం, నగదు సరఫరాను నిరోధించేందుకు 12 ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్‌పోస్టులు, 10 ఇంటర్ డిస్ట్రిక్ట్ బోర్డర్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం జరిగింది. చెక్ పోస్టుల వదనద విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి 24/7 వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల సంఘం అధికారులు



చేపడుతున్న అన్ని చర్యలను నిశితంగా పరిశీలిస్తుందని, సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా నగదును, మద్యాన్ని అక్రమంగా సరఫరా చేస్తూ పట్టుబడితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

- నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని పోలీసుల ఫ్లాగ్ మార్చ్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలంతా నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు సూచనల మేరకు పోలీసులు జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఇటీవల ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డు నుంచి పోస్టాఫీస్ సెంటర్ వరకు ఈ రానయలీ జరిగింది. పోలీసులు,పారా మిలటరీ బలగాలతో కలిసి పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ చేసి ప్రజలు ప్రలోభాలకు గురికావొద్దని, ఎవరైనా సరే భయపకుండా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్ సింగ్ తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహిస్తారని, ఓటుహక్కును వినియోగించుకునేలా ప్రజలకు భరోసాకల్పించేందుకే ఈ ఫ్లాగ్‌మార్చ్ చేసినట్లు అధికారులు వెల్లడించారు.